జాతకఫలములు
జనన తేది, జన్మకాలఘడియలుగాని, ప్రస్తుత వయస్సుతో 2 అరణేతుల ముద్రలుగాని పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకు గాని. 1 సం॥ వరకు మానవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.
మేనేజరు, శ్రీ ఆంధ్రజ్యోతిషాలయం,
గోపాలపురము.
(వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా

ఆంధ్రపత్రిక.

"SCABIOL"
A SOVEREIGN REMEDY FOR ALL SKIN DISEASES.
స్కేబియాల్
తీట, ఉష్టపుగడ్డలు, మొటిమ, మున్నగు సకల చర్మవ్యాధుల నివారణకు అసమానమైనది. అంతట దొరకును. తయారుచేయువారు:
ది మధుర కాటేజ్ ఇండస్ట్రీస్,
80, దానప్పమొదలి వీధి, మధుర.

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. SATURDAY. 25th August, 1945. No. 122. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

ఇండియాస్వాతంత్ర్యం అయ్యేదాకా కార్మికనాయకులకు శాంతిఉండదు

సుభాషచంద్రబోస్ ఆకస్మికమరణం

విమానప్రమాదంలో తగిలిన గాయాలఫలితం

టోకియో ఆసుపత్రిలో చికిత్సపొందుతు అసువులు వదలినాడు

లండన్, ఆగస్టు 23: శ్రీ సుభాషచంద్రబోస్ స్వర్గస్థుడైనాడని జపాన్ వార్తా సంస్థ ఇవ్వాళ ప్రకటించింది.

జపాన్ ప్రభుత్వంతో సంప్రతించే నిమిత్తం 'స్వతంత్ర భారత తాత్కాలిక ప్రభుత్వాధిపతి శ్రీ బోస్' ఆగస్టు 16 న రంగూన్ నుంచి విమానంలో టోకియో బయల్దేరాడనీ, ఆగస్టు 18-న ఆ విమానం సైహోకూ విమానాశ్రయంలో కూలిపోయిందనీ, శ్రీ బోస్ బాగా గాయపడ్డాడనీ, జపాన్‌లో ఒక ఆస్పత్రిలో ఆయనకు ఉపచారాలు చేశారనీ, కాని ఆయన ఆరాత్రే, అర్ధరాత్రప్పుడు, స్వర్గస్థుడైనాడనీ జపాన్ వార్తా సంస్థ ప్రకటించింది.

లెఫ్టినెంట్ జనరల్ షునమ్ సాషీ విమానం కూలీ కూలడంతోడనే చనిపోయాడనీ, శ్రీ బోస్ అనుచరుడైన కర్నల్ హబీబుర్ రహ్మాన్‌కూ మరి నలుగురు జపాన్ ఉద్యోగులకూ దెబ్బలు తగిలాయనీ కూడా ఆ వార్తా సంస్థ ప్రకటించింది.

శ్రీ బోస్‌నుగురించి లోగడ వచ్చిన వార్త

శ్రీ సుభాష్‌చంద్రబోస్‌ను గురించి ఇంతకుముందు ఆఖరుసారి తెలియవచ్చింది, జపాన్ వారు రంగూన్‌ను ఖాళీచేసిన సందర్భంలోననీ, అప్పుడు శ్రీ బోస్‌తన 'ప్రభుత్వాన్ని' బాంగ్‌కాక్‌కు మరలించాడనీ రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

కాంగ్రెస్ జెండాను దించివేశారు

పూనాలో మహాత్మాగాంధి ఇవ్వాళ సాయంత్రం ప్రార్థనలు చేయడానికి వేదిక ఎక్కినప్పుడు కాంగ్రెస్ జెండాను దించివేశారు. గాంధిజీకి శ్రీ బోస్ మరణవార్త అంతకుముందే తెలిసింది. జెండాను దించివేయవలసిందని ఆయనే వాలంటీర్లకు చెప్పాడు. సరిగ్గా అదేసమయాన అస్తమిస్తున్న సూర్యుడు ఒక మబ్బుతునక చాటుకు మాయమయ్యాడు. ప్రార్థనలు నిశ్శబ్ద వాతావరణంలో జరిగాయి.

"సందేహం, అనుమానం"

శ్రీ బోసు మరణించినమాట నిజమా అన్న అనుమానం, సందేహం పూనాలో చాలామందికి కలిగిందని 'ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేఖరి వ్రాశాడు.

2 వ పేజీ చూడుడు

లండన్‌కు వేవెల్ ప్రయాణం

బ్రిటిషుమంత్రులతో చర్చించువిషయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24: వైస్రాయి వైకౌంట్ వేవెల్ ఇవ్వాళ లండన్ బయల్దేరి వెళ్ళాడు.



ఆదివారంనాటికి వేవెలు యింగ్లాండు చేరవచ్చు

లండను, ఆగస్టు 22: ఇంగ్లాండులో పార్లమెంటు ఎన్నికలు కొత్తగా జరిగి కొత్త ప్రభుత్వవర్గమొక్కటి ఏర్పడినందువల్ల వేవెలు ప్రభువుతో తిరిగి మరొకమారు సంప్రతించవలెనని బ్రిటిషు మంత్రివర్గం వేవెల్‌ను ఆహ్వానించింది. వచ్చేఆదివారంనాటికి వేవెలుప్రభువు ఇంగ్లాండుకు చేరవచ్చును. కానిఅక్కడ ఎన్నిదినములుండునో నిర్ధారణగా చెప్పజాలము. వేవెలుకు సూచించుటకై ఒక వ్యవహారపద్ధతిని బ్రిటిషువారు నిర్ధారణచేసికొని సిద్ధంగాలేరు. కాని, వేవెలుతో మాట్లాడి భారతదేశ నిజపరిస్థితులను బ్రిటిషు మంత్రులు అవగాహన చేసికోవలెననే కోరికతో ఉన్నారు.

వేవెలు మాత్రము భారతదేశ సమస్యా పరిష్కారము కొరకై ఒక కొత్త పథకమును తయారు చేసికొనియున్నాడు. వేవెలు సూచించెడి కొత్త పథకమును బ్రిటిషు మంత్రివర్గము శ్రద్ధాభక్తులతో ఆలకించుటకు సిద్ధంగాఉంది.

సుప్రసిద్ధ భారతీయ పారిశ్రామిక శిఖామణులను జి. డి. బిర్లాగారు నేడు లండనులో రాయిటరు ప్రతినిధితో మాట్లాడుచు ఇలా అన్నారు.

కేంద్రమునందు జాతీయ ప్రభుత్వవర్గము నేర్పాటుచేయు విషయమై వేవెలు ప్రభువు ముఖ్యంగా కొత్త బ్రిటిషు మంత్రివర్గంతో కలిసికొని మాట్లాడును. భారతదేశములో రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలు జరిగిన పిమ్మట క్రిప్సు సూచనలను అమలుపరచుట విషయమైకూడా వేవెలుతో బ్రిటిషు మంత్రులు మాట్లాడగలరు.

బల్లారీలో సరియైన ప్రజాప్రతినిధి ప్రభుత్వము ఏర్పడునట్లుగా అచట ఎన్నికలు జరుగుటలేదని మండలించిన బ్రిటిషువారు ఇండియా విషయంలో మరొకరీతిగా ఎట్లు ప్రవర్తించగలరు? సమాధానపడ్డతికి ఇండియాలో అన్ని పార్టీలవారు అంగీకరించారు. ఒక్కపార్టీమాత్రం ఆమోదించలేదు. అంతమాత్రంచేత మిగిలినపార్టీలన్నింటియొక్క నిర్ణయమును త్రోసివేయవలసినదేనా? భారతదేశ సమస్యను భారతీయులే పరిష్కరించుకొనునట్లుగా విడిచిపెట్టవలెను లేదా బ్రిటిష్‌వారే పూనుకొని పరిష్కరించాలి. కాని, బ్రిటిష్ వారు తాము పూనుకొని చేయరు. భారతీయులను స్వతంత్రంగా పరిష్కరించుకోనివ్వరు.

కార్మిక ప్రభుత్వ శీఘ్ర నిర్ణయం

లండన్, ఆగస్టు 22: కార్మికపక్ష పత్రిక 'డెయిలీ హెరాల్డు' రాజకీయ విలేఖరి ఎర్నెస్ట్‌జే, బ్రిటిష్ కార్మిక ప్రభుత్వం భారత సమస్య విషయమై శీఘ్రమే కార్యక్రమానికి ఉపక్రమిస్తున్నదని వ్రాస్తున్నాడు.

వైస్రాయి లార్డు వేవెల్ ఈ వారం ఆఖరులోపుగా బ్రిటనుకు వస్తాడనీ, కొత్త రాజ్యాంగ నిర్మాణానికి త్వరలో కృషి జరుగుతుందనీకూడా ఈ విలేఖరి జోస్యం చెబుతున్నాడు.

జే వ్రాసిన వ్యాసాన్ని ఈపత్రిక మొదటి పేజీలో అచ్చువేసింది.

పార్లమెంట్ సభ్యుల ప్రకటన

వాగ్దానాలచెల్లింపమని హెచ్చరిక

ఇండియా లీగ్ సభలో ప్రసంగాలు

లండన్, ఆగస్టు 23: "మా నివాళి ఎంతటి భాగ్యత ఉన్నదో మేము గుర్తించినాము. భారతదేశమునకు సంపూర్ణ స్వపరిపాలన ఇవ్వడానికి మా పక్షం క్రిందటి వాణిక సమావేశంలో వాగ్దానం చేసినది. ఆ వాగ్దానాన్ని చెల్లించవలసినవిధి ప్రభుత్వానిది. ఈ విషయంలో మేము ప్రభుత్వాన్ని నిద్దర పోనివ్వము. భారతదేశమునకిచ్చినట్టి పవిత్రవాగ్దానములు చెల్లింపకుండుటను మేము సహింపము. మానియోజకవర్గాలకు పోయి ప్రచారము చేసి భారతదేశమునకు చేసిన వాగ్దానములను మా నాయకులు చెల్లించునట్లు చేయడానికి మేము ప్రయత్నం చేస్తాము. ప్రజాభిప్రాయాన్ని తెస్తాము." అని ఇండియా లీగ్ ఆధ్వర్యమున జరిగిన సభలో కార్మికపక్ష పార్లమెంటు సభ్యులు పెర్సిగాట్ బార్ స్టాన్ ప్రసంగించాడు. హెరాల్డు డేవిస్ అనే మరొకసభ్యుడును ఇదే అభిప్రాయమును వెల్లడించినాడు. భారతదేశం సర్వస్వతంత్రం అయ్యేవరకూ మేము మా నాయకులకు శాంతిఅనేదిలేకుండా చేస్తాం" అని ఇతను ప్రకటించినాడు.

కార్మికపక్షం సభ్యులు యావన్మందీ భారతదేశానికి స్వపరిపాలన ఇచ్చివేయాలనే అంటున్నారు అని కూడా ఈయన తెలియజేసినాడు.

ప్రపంచశాంతిప్రణాళిక:

బ్రిటిష్ పార్లమెంటు ఆమోదం

దూరప్రాచ్య సామ్రాజ్య భాగాలలో తమ అధికారానికి భంగంరాదని అట్లీ ప్రకటన

లండన్, ఆగస్టు 23: శాన్ ఫ్రాన్సిస్కోలో తయారైన మిత్రరాజ్య శాంతిప్రణాళికను కామన్సు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. లార్డ్స్ సభకూడా ఆమోదించింది.

మిత్రరాజ్య శాంతిప్రణాళికపై లార్డ్స్ సభలోనూ, కామన్సుసభలోనూ ప్రభుత్వ ప్రతినిధులు చర్చను ప్రారంభిస్తూ, ప్రపంచ భద్రత విషయంలో 'ఏటంబాంబు' ఎంతవరకు వినియోగపడుతుందనే ప్రసక్తినికూడా తెచ్చారు.

బ్రిటిషు మంత్రివర్గం తరఫున చర్చకు ఉపక్రమిస్తూ ప్రధాని అట్లీ, "ప్రపంచ సహకారమా? ప్రపంచ విధ్వంసమా? ఈ రెంటిలో మనకు కావలసిం దేదన్నదే ముఖ్యమైనవిషయం," అని తెలియజేశాడు. విపత్సమయంలోనే గాక అంతర్జాతీయ వ్యవహారాలలో సర్వదా సమాలోచనలు జరుపుకుంటూ సహకారవిధానాన్ని అవలంబించడం అవసరమని కూడా అట్లీ అన్నాడు.

ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీ తరఫున స్వతంత్రసభ్యుడైన సర్ ఆర్థర్ సాల్టర్ ఏటంబాంబును కంట్రోల్ చేయడం అంతర్జాతీయ వ్యవహారాలను కంట్రోల్ చేయడంకంటనే భావించవచ్చునని అన్నాడు. ఏటంబాంబు కంట్రోలును మిత్రరాజ్య మిలిటరీ కమిటీకి తక్షణమే అప్పగించడం అవసరమని జర్మన్ బార్డుబాట్ ఇస్తున్న సలహాతో తాను ఏకీభవించననికూడా సర్ సాల్టర్ తెలియజేశారు.

అంతర్జాతీయ కంట్రోలు కింద వుండగలవా రీజేశాలవారికి ఏటంబాంబు రహస్యాన్ని తెలియజేయడం అవసరమని కూడా అన్నాడు.

మాజీ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ ఇలా తెలియజేశాడు.

"అగ్రరాజ్యాల ఇష్టప్రకారం ఈ శాంతి ప్రణాళికను తయారుచేశారని కొందరంటున్న మాటలతో నేను ఏకీభవించను. ఈ ప్రణాళిక విషయమై మిత్రరాజ్యాల కమిటీ దాదాపు వెయ్యి సవరణలను పరిశీలించింది. ప్రతి జాతీ తన అభిప్రాయాన్ని పూర్తిగా ప్రకటించింది. ఇది జాతి సమితి కంటే ఉత్తమమైన ప్రణాళిక. ఏ సమస్య నైనప్పటికి తగాదాగా పరిణమించక పూర్వమే మిత్రరాజ్య

(2 వ పేజీ చూడుడు)

బాల్కన్ రాజ్యాల రాజకీయాలు

రష్యాప్రాపకం: బ్రిటన్, అమెరికా అనుమానాలు

నాయకత్రయమునకు రుమేనియా రాజు విజ్ఞప్తి

లండను, ఆగస్టు 23 ప్రస్తుతం రుమేనియాలో గ్రోజాగారు ప్రధానమంత్రిగా నున్నారు. వీరి మంత్రివర్గము రామపక్షమునకు చెందినది. ఈ ప్రభుత్వవర్గమే నిజమైన ప్రజాప్రతినిధి వర్గమని రష్యాలోని ప్రభుత్వ పక్షపత్రికయగు ఇజ్వేషియా అభిమానిస్తూ వ్రాసింది. గ్రోజాగారి మంత్రివర్గమే రుమేనియాలో ప్రభుత్వాధికారమును వహించవలెనని కూడా పత్రిక వ్రాసింది.

గ్రోజా ప్రధాని రాజీనామా యివ్వవలెననియు, ఆతని మంత్రివర్గము అధికారంలోనుంచి తొలగిపోవలెననియు రుమేనియా రాజైన మైకేలు కోరుచున్నాడు. కాని, గ్రోజా ప్రధాని రాజీనామా యిచ్చునట్లుగా మైకేలు ఒత్తిడి చేయలేకపోయినాడు. గ్రోజాను తొలగించి తనకు యిష్టులైన వారినే మంత్రివర్గముగా ప్రతిష్ఠించవలెనని మైకేలు కోరుకున్నాడు. తన సంకల్ప మీడేరునట్లుగా తన కిష్టమైన ప్రభుత్వవర్గమును ఏర్పాటు చేసికొనుటకై తనకు తోడ్పడవలసినదని కోరుచు అమెరికా, ఇంగ్లాండు, రష్యా ప్రభుత్వములకు మైకేలు రాజు ఒక విజ్ఞప్తిని పంపుకొన్నాడని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు జేమ్సు బిర్నెస్ గారు గత రాత్రి వాషింగటను నగరమందు నల్లడించారు. ఈ విషయమై ఇంగ్లండు రష్యాలతో వీలైనంత త్వరలో సంప్రతించుటకు అమెరికా ప్రభుత్వము సిద్ధముగా నున్నదని ఆ రెండు ప్రభుత్వ

2 వ పేజీ చూడుడు

బ్రిటిష్ వారి ధర్మబుద్ధి

ఇండియాలో ఋజువు కావాలి

న్యూయార్క్ సభలో కార్మికనాయకునిఉద్బోధ

న్యూయార్కు, ఆగస్టు 21: ఇటీవల ఇంగ్లాండులో జరిగిన ఎన్నికలయందు బ్రిటిషు కార్మికపక్షమునకు విజయములభించినందుకై బ్రిటిషుకార్మిక పక్షము నభినందించుచు అమెరికాలో న్యూయార్కు నగరమందు న్యూయార్కు లిబరలుపార్టీ వారొకసభ చేశారు. ఆ సభలో కార్మిక సంఘనాయకుడగు బెంజమిన్ మాక్లాలిను గారు ఉపన్యసించుచు ఇలా అన్నారు.

బ్రిటిషుకార్మికపక్షము వారు విదేశాంగవ్యవహారములందు అవలంబించెడి కొత్త విశాల భావములున్నూ ఉదారాశయములున్నూ భారతదేశము విషయములో ఋజువు కావాలి. బ్రిటిషు వారి ధర్మబుద్ధి 'న్యాయబుద్ధి' ఆకలితో నకనకలాడుచున్న పేదరికమనుభవించుచున్న భారతీయుల విషయములో ఋజువు కావాలి. కార్మికపక్ష ప్రభుత్వము నామమాత్రంగా నైనను కొత్తదారి తీయవలెను. కార్మికపక్షము క్రొత్త పంథా అవలంబిస్తే భారతీయులలో అమితమైన ఉత్సాహాతిశయం కలుగుతుంది. బ్రిటనులో కార్మికపక్షం అధికారంలోనికి రావడం వల్లనే భారతదేశంలో ప్రజాస్వాతంత్ర్యాంధోళన రహస్య రాజకీయ కుట్రలకింద పరిణమించకుండా ఆగినది.

కన్సర్వేటివు పార్టీవారు ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ, వారి సామ్రాజ్యకాంక్ష ఇంకా పోలేదు. ప్రజా స్వాతంత్ర్య సూత్రమును మనము ఆమోదించినట్లయితే, ఎడేశంలోని ప్రజలైనను తమదేశ వ్యవహారములను తామే నిర్వహించుకొనుటకు అవకాశంయివ్వాలి. నిర్వహించుకొనలేక తప్పుత్రోవల త్రొక్కినప్పటికిని వారిలోవారు పోరాడుకున్నప్పటికీ, వారి వ్యవహారాలు వారే నిర్వహించుకొనుటకు విడిచిపెట్టాలి.

లండనులో ఇండియాలీగు సభ

లండనులో గతరాత్రి ఇండియా లీగు సభ జరిగింది. ఆ సభలో పార్లమెంటు సభ్యులైన కొంగారుపన్యసించుచు ఇలా అన్నారు: భారతదేశ విషయంలో మన బ్రిటిషు కార్మికపక్షము సంకల్పించిన పద్ధతిని అమలుజరుపుటకు పూనుకోవాలి. చెవినుగారుగాని తదితర బ్రిటిషు మంత్రులుగాని మన మాటను లక్ష్యంచేయకపోతే, అంతమాత్రంచేత మనము నిరుత్సాహంచెంది జపానువారి లాగున ఆత్మహత్యలను (హారికిరి) చేసికొనము. అంతమాత్రంచేత మన రాజకీయ పక్షమును మనము విడిచిపెట్టజాలము.

ఇండియాలీగులోని సభ్యులలో 200 మంది ఇప్పుడు పార్లమెంటు మెంబర్లుగా నున్నారు.

బి. శివరావుగారు (పసిఫిక్కు వ్యవహారాల సభకు ప్రతినిధిగా వెళ్లియుండిన సుప్రసిద్ధ పత్రికా రచయిత) యిలా అన్నారు:—భారతదేశములో ప్రత్యేక మతసంఘములకు ప్రత్యేక ప్రాతినిధ్యములు ప్రత్యేక నియోజకవర్గములు ఏర్పడుటవల్ల అది నిజమైన ప్రజాభిప్రాయ నిర్ణయము చేయగల పోటీనుపద్ధతి కాదు. అట్టిమతసాంఘిక ప్రాతినిధ్యపద్ధతి నిజమైన ప్రజాస్వాతంత్ర్యపద్ధతికి విరుద్ధమైనది.

చైనాలో జోక్యం

బ్రిటన్, అమెరికా, రష్యాల ఆలోచన

న్యూయార్క్, ఆగస్టు 23: చైనాలో అంతర్యుద్ధాన్ని నివారించడానికి బ్రిటన్, అమెరికా, రష్యాలు జోక్యం కలిగించుకో నున్నవనీ, కొరియా మనాలుగు రాజ్యాలు కలసి ఆక్రమించుటకు ఏర్పాట్లు జరుగుచూ ఉన్నవనీ న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఒక వార్తను ప్రకటించింది.

హాంగ్ కాంగ్ భవిష్యత్తు

ఆగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో హాంగ్ కాంగ్ భవిష్యత్తు చర్చ రానున్నదనే విషయం బ్రిటిష్ విదేశాంగ కార్యాలయాధికారులకు తెలియనే తెలియదు. ముందు కూడా హాంగ్ కాంగ్ బ్రిటిషు కాలనీయే అనే విషయమై అనుమానాలు ఉన్నట్లు తెలియదు. హాంగ్ కాంగ్ బ్రిటన్ అధీనములోనే ఉండటం గురించి చైనావారు ఎప్పుడూ ఆక్షేపణ తెలుపలేదు.

లొంగుబాటు పత్రంపై సంతకాలు

టోకియోలో మంగళవారం జరుగును

లండన్, ఆగస్టు 22: పసిఫిక్ రంగంలోని మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మెక్ ఆర్థర్ టోకియో సమీపంలోని అట్సుగీ విమానాశ్రయంలో వచ్చే మంగళవారం నాడు దిగుతాడు. ఆగస్టు 31-వ తేదీన టోకియోలో సంధి పత్రంపై సంతకాలు జరుగుతవి.

సంధి సమాలోచనలలో వీరు పాల్గొంటారు. అమెరికా తరఫున అడ్మిరల్ నిమిట్జ్. బ్రిటన్: సర్ బ్రూస్ ఫ్రేజర్. ఆస్ట్రేలియా: జనరల్ సర్ థామస్ బ్లేమీ. ఈస్ట్ ఇండీస్: జనరల్ వాన్ ఓయెన్; చైనా: జనరల్ హ్సూయాంగ్ చాంగ్. ఫ్రాన్సు: జనరల్ లెక్లర్క్; కెనడా, న్యూజిలెండు ప్రతినిధుల పేర్లు ఇంకా ప్రకటితం కాలేదు.

ఫిరోజుఖాన్‌నూన్ రాజీనామా?

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 23: సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ తన అనుచరులతో తన పదవికి రాజీనామా ఇస్తానని చెప్పినాడు.

ఆగస్టు ఉద్యమం

1942 ఆగస్టు ఉద్యమచరిత్రను తయారు చేయడానికి వంగరాష్ట్ర కాంగ్రెస్ సంఘం వారు తమ రాష్ట్రమునకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు.

దేవికారాణి వివాహం

ప్రసిద్ధ సినిమా తార దేవికారాణి ఈ గురువారం ఒక రష్యన్ చిత్రకారుని వివాహమాడినది.

సంతాన ప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం బిన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందుకు వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దినువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

Make the best of ornaments from "STAR" GUINEA GOLD BARS
AVAILABLE ALL OVER INDIA
MANILAL CHIMANLAL & CO.
188, SHROFF BAZAR, BOMBAY 2.

గంటల పంచాంగం

పార్థివసం॥ శ్రావణ బ॥ ద్వితీయ
1945 సం॥ ఆగస్టు 25 శనివారం
శ॥ ద్వి ప 3-16 పూర్వా సా 5-1 వర్జ్యం రా 2-2 మొ 3-22 కు.
బ॥ తృతీయ ఆగస్టు 26 ఆదివారం
శ॥ తృ ప 1-8 ఉభా ప 3-33 వర్జ్యం రా 2-43 మొ 4-12 కు.

ఆంధ్రపత్రిక
పార్థివసం॥ శ్రావణ శు॥ ద్వితీయ
శనివారము

చైనా క్లిష్టస్థితి

"మీ మా దేశములమధ్య గాఢమైత్రి, తూర్పు ఆసియాలో శాంతిస్థాపనకు పునాదిగా ఉండటమేగాక, ప్రపంచములో నూతన వ్యవస్థ నిర్మాణమునకు ఎక్కువ సహాయకారి కాగలదు" అని జనరల్ చాంగ్కైషేక్ జనరలు స్టాలిన్‌కు పంపిన సందేశములో తెలియజేసియుండెను. ఈ సందేశము లాంధనాయుతమైనదిగా కన్పడినప్పటికీ నిజమున కిందులో అతిశయోక్తి ఏమాత్రమునూ లేదు. ఈ రెండు దేశములు కనుక తమ ఆశయములను, కృషిని సమన్వయముచేసి వ్యవహరించిన తూర్పు ఆసియాలోనే కాక, ప్రపంచములోకూడ నూతనాధ్యాయము ప్రారంభము కాగలదు.

అయితే ఈ రెండు దేశముల నడుమ కొంతకాలమునుండి సంబంధ బాంధవ్యములు ఉండవలసినంత సవ్యముగ లేవు. దీనికి, వారి వారి దృక్పథముల కన్న వారి-వారి ప్రత్యేక పరిస్థితులే కారణమని చెప్పవలసియున్నది.

చైనా అనేకఏండ్లుగ పాశ్చాత్యదేశముల, వాణిజ్యమునకు క్రీడారంగముగ నున్నది. దీనికి తోడుగ, జపాను, రష్యా దేశముల ఉచ్ఛ్రితమును అరికట్టుటకు కూడ వారికి స్థావరముగా నున్నది. పరస్పరముగ ఆయాదేశముల ఎత్తులను, రాజకీయ వ్యూహములను తప్పించుకొని, చైనా స్వాతంత్ర్యమును, ఔన్నత్యమును నిలుపుకొనుటకు అతి క్లిష్టమైన విధానమును చాంగైషేకు అనుసరింపవలసి వచ్చెను. దీనికితోడుగ కమ్యూనిస్టు అంతర్యుద్ధ ప్రమాదమును కూడ అతడెదుర్కొనవలసి వచ్చెను.

ఇపుడు జపాను, యుద్ధములో లాంగిపోయినది కనుక యుద్ధతాకిడిపోయి, పెద్ద రాజ్యముల రాజకీయ వత్తిడినుండి తప్పుకొనవలసియున్నది. అటు రష్యా, ఇటు అమెరికా బ్రిటనులు చైనాపై ప్రాబల్యమును కాంక్షించుచున్నవి. ఈ మధ్య చైనా- రష్యాల మధ్య ఒడంబడిక జరిగినది. కాని దాని షరతులు బహిరంగము కాలేదు. చైనా ప్రభుత్వము చూపినపిమ్మట అది వెల్లడి యగునని తెలియజేయబడెను. కాని ఈ సంజాయిషీ తృప్తికరముగ లేదు. చైనా తరఫున రాయబారిగా వెళ్లినవాడు ప్రధాని అవటమేగాక, ఆతను ఒక పర్యాయము స్వదేశమునకు కూడ వెళ్లివచ్చెను. కాబట్టి ఈ ఒడంబడిక బహిరంగము కాకపోవుటకు, దాని విషయమున, అమెరికా బ్రిటనుల, అంగీకారాభిప్రాయములను తెలిసికొనుటకే నని ఊహించవలసియున్నది.

దీనికితోడుగ టి. వి. సూంగ్ రష్యానుండి సరాసరి చుంకింగ్ పోవుటకు బదులు, వాషింగ్‌టన్ పోయి అక్కడ అధ్యక్షుడు ట్రూమన్‌తో సంప్రతింపులు జరుపుట పైఊహకు బలమేర్పడుచున్నది. అక్కడనుండి లండనుకు కూడ ప్రయాణ మగుచున్నట్లు నేటి వార్తలు తెలుపుచున్నవి. కాబట్టి చైనా ఈ విధముగా మూడు రాజ్యముల సంతృప్తిపరచ గల విధానమును సాధించవలసియున్నది.

చైనా రష్యాల ఒడంబడిక వివరములు బహిరంగము కాకపోయినప్పటికి, కొన్ని బయటికివచ్చినవి. ఉత్తరచైనాలో రష్యాకు ప్రాదేశికమైన, ఆర్థికమైన ప్రత్యేక సదుపాయము లిచ్చుటకు, చైనా అంగీకరించెనని తెలియుచున్నది కొరియాను రసియా, అధ్వర్యముక్రింద యుండునట్లును కైరో ఒడంబడికకు విరుద్ధముగ నుండకుండుటకు గాను, మంచూరియాను చైనాకే వదలుటకు రష్యా అంగీకరించెనని కూడ చెప్పబడుచున్నది. దక్షిణ మంచూరియాలోని పోర్టు ఆర్థరును, మంచూరియా రైల్వేలను రసియా కోరినట్లును దానికి ప్రెసిడెంటు ట్రూమను అంగీకరించినట్లు డ్రూ పియర్సన్ కథనము. రైతూన్ దీవులలో అమెరికా అధికారమునకు ప్రతిగా, కొరియా తన ప్రాబల్యముక్రింద నుండవలెనని రష్యాకోరెనట. కమ్యూనిస్టులను రష్యా ప్రోత్సహించి బలపరచకుండగలందులకుగాను చైనా ఈ షరతులను అంగీకరించెనని వ్యాఖ్యానము చేయుచున్నారు.

వీటి ప్రకారము పూర్వము జపాను ఆక్రమించిన చైనాప్రదేశములు దాదాపు ఇపుడు రష్యాకు లభ్యమగుచున్నవి. రష్యా సామ్రాజ్యకాంక్షతో గాక కేవలము ఆత్మరక్షణకొరకే సైనిక ప్రాముఖ్యము గల ఈ ప్రదేశములను ఆశించియుండవచ్చును. కాని ఈ ఆత్మరక్షణ ఎవరి దాడినుండి రక్షించుకొనుటకు? ఇది వరలో జపాను తమ ప్రదేశముల వంకకు విస్తరింపకుండవలెనను ఉద్దేశముతో అమెరికా బ్రిటనులు జపాను, చైనారష్యా ప్రాంతములకు విజృంభించుటకు ఆటంకము కలుగజేయలేదు. ఇపుడు జపాను రంగమునుండి అంతరించిపోయినది. కాబట్టి త్రైరాజ్యముల నడుమనే పరస్పరానుమానము లుండవలెను. ఆత్మరక్షణ అనునది కూడ వారిలో వారి చర్యల నుండే. బ్రిటను హాంకాంగు విషయమున పట్టువల మూపుట కూడ ఈ అభిప్రాయమునకు ఎడమిచ్చుచున్నది. వెనుక జరిగిన ఒడంబడిక ప్రకారము హాంకాంగు బ్రిటనుకు వదలివేయబడినదనీ, ఈ మధ్య ప్రత్యేక సదుపాయములను వదలుకొనుచూ, బ్రిటను చైనాతో చేసికొనిన ఒడంబడికలో దీని ప్రసక్తి రాలేదని వాదించవచ్చును. కాని ఇతరులు తమ చర్యను సమర్థించుకొనుటకు వీలున్నది.

పరస్పరముగా పెద్దరాజ్యములలో ఇంత అనుమానము లున్నపుడు శాశ్వత శాంతిస్థాపన ఎంతవరకు సాధ్యమో చెప్పనవసరములేదు. ఈ అనుమాన కారణముగ బలహీన రాజ్యమైన చైనా స్థితి దుర్భరము కావచ్చును. తమ, తమ అవసరములను బట్టి పెద్ద రాజ్యములు చైనా అంతరంగిక పరిస్థితులందు కలుగజేసికొనక మానవు. తత్ఫలితముగ చైనా స్వాతంత్ర్యమునకు, ఐక్యతకు భంగమేర్పడి, యూరపులో ఏర్పడిన పరిస్థితులు రాకమానవు.

సుభాష్‌బోసు

(1 వ పేజీ తరువాయి)

గాంధిజీ, సర్దార్ పటేలూ బహిష్కరించిన డాక్టర్ దిన్షామెహ్తా ప్రకృతి చికిత్సాలయంమీద త్రివర్ణపతాకాన్ని నగందించి వేయాలన్న సూచనను ఈ అనుమానంతో, సందేహంతో నిరాకరించారట.

1942 లో క్రిప్స్ రాయబారం సందర్భంలో ఇట్లాంటిదే ఒకవార్త వచ్చింది. అప్పుడు గాంధిజీ ఇత్యాది భారతజాతీయ నాయకులు అది నిజమా, అబద్ధమా అని చాలా ఆదుర్దా పడ్డారు. చివరికి అది అబద్ధమే అయింది.

అంచేతనే ఇప్పుడు ఈ సందేహం, అనుమానం, జాగ్రత్తా కనపడుతోందనీ, రూఢిగా ఏసంగతీ తేలేవరకూ ఈ వార్త నమ్మరాదని పూనాలో అనుకొంటున్నారని మా ప్రత్యేకవిలేఖరి వ్రాశాడు.

ఎటువంటిజీవితానికి ఎటువంటి అంతం!

'ఎటువంటి జీవితానికి ఎటువంటి అంతం సంప్రాప్తించిందీ? మహోత్సాహంలో తప్పుదారితొక్కాడు. ఎటువంటి ఘనకార్యాలు సాధించ తలిచాడో', అన్నాడు బెంగాల్ మాజీప్రధాని ఫజ్లుల్ హక్.

'ఇంటింటా విలాపమే'

బోస్ చరిత్ర ప్రసిద్ధిపొందిన వ్యక్తి అనీ, ఆయన మరణానికి భారతదేశంలో ఇంటింటా ఎంతో విలపిస్తారనీ శ్రీ కిరణ శంకరరాయ్ అన్నాడు.

మనమాతృభూమిఎంతో ధైర్యంకలపుత్రుణ్ణి కోల్పోయింది

మనమాతృభూమి ఎంతో ధైర్యస్థుడైన పుత్రుణ్ణి కోల్పోయిందనీ, ఆయన శోచనీయ మరణానికి తానెంతో చింతిస్తున్నానని శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ అన్నాడు.

బొంబాయి విద్యార్థుల విచారప్రకటన

శ్రీ బోస్ స్వర్గస్థుడైనాడన్న వార్త తెలియడంతోడనే బొంబాయి విద్యార్థులు జిన్నాహాల్‌లో సమావేశమై విచారం వెల్లడిస్తూ తీర్మానం చేశారు.

శ్రీ బోస్ ఢిల్లీలో జరిగిన అఖిలభారత విద్యార్థిసంఘం రజతవార్షికోత్సవానికి అధ్యక్షత వహించాడు.

లండను పత్రికలు చూపిన గౌరవం

శ్రీ బోస్ స్వర్గస్థుడైన వార్తను లండనులోని సాయంత్రపు పత్రికలు మూడు మొదటి పుటలో ప్రముఖంగా ప్రచురించి గౌరవం చూపాయి. 'ఈవెనింగ్ స్టాండర్డ్' పత్రిక శ్రీ బోస్ ఫోటోను ప్రకటించింది. 'ఈవెనింగ్ స్టార్' పత్రిక శ్రీ బోస్ జీవితంలోని ప్రధాన ఘట్టాలను ఉటంకించింది.

భారతీయవర్గాలో విస్తుపాటు సందేహం

శ్రీ బోస్ స్వర్గస్థుడైనాడన్న వార్త లండనులోని భారతీయ వర్గాలలో విస్తుపాటును సందేహాన్ని కలిగించింది.

భారత కాంగ్రెస్ వారుల సంఘాధ్యక్షుడు పులిన్ బి. సీల్ రాయిటర్‌తో మాట్లాడుతూ 'శ్రీ బోస్ చనిపోయినట్లు రూఢిగా తెలిసేదాకా నేను ఈ వార్తను నమ్మను. రెండు సంవత్సరాల క్రితం జపాన్ రేడియో ఇట్లాగే ఒక వార్త ప్రకటించింది' అన్నాడు. సీల్ లాగడ శ్రీ బోస్‌కు కార్యదర్శిగా ఉన్నాడు.

బ్రిటన్లోని భారతీయ సంఘాల సమాఖ్య స్థాపకుడూ, ఆ సమాఖ్య మాజీ కార్యదర్శి అయిన శ్రీ వి. ఎస్. ఎస్. శాస్త్రి కూడా అదే అభిప్రాయం తెలిపాడు. 'మిత్రరాజ్యాలు జపాన్‌ను ఆక్రమించుకొన్న తర్వాతనే నిజం తెలుస్తుంది' అని కూడా ఆయన అన్నాడు.

భారత స్వాతంత్ర్య సంఘ్యక్షుడు శ్రీ మోహన్‌లాల్ బోకియో రేడియో ప్రసారం చేసిన కథ నమ్మదగినట్లుగా లేదనీ, ఏమైనప్పటికీ మాజీ రాష్ట్రపతి శ్రీ బోస్ భారత స్వాతంత్ర్యానికి చేసిన సేవ భారత దేశంలో విస్మృతం కాదనీ అన్నాడు.

సైనిక ప్రాముఖ్యము కలదనీ, ఆత్మరక్షణకనీ, పెద్ద రాజ్యములు పరదేశ ప్రదేశములను ఆక్రమించు పద్ధతి, సాన్‌ఫ్రాన్సిస్కో సభ ఆశయములకు ఎంత విరుద్ధమో వేరుగ చెప్పనవసరములేదు. ప్రపంచశాంతి అవిభాజ్యమైన, ప్రపంచ సైనిక ప్రాముఖ్య ప్రదేశములు కూడ అంత అవిభాజ్యములే. ఆ విధముగ ఎంచి వాటిని అన్ని దేశముల అధ్వర్యము క్రిందనుంచవలెను.

ఇండియాలోను కార్యదర్శి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తానేమీ చెప్పలేనని, ఈ విషయమై ఏ అభిప్రాయమైనా భారతదేశంలో వారినే అడగాలని అన్నాడు.

లండన్ వెస్టెండ్‌లోని ఇండియన్ ట్రావెల్ ఏజెన్సీ, ఎల్ ఓరియంట్ ఇండియన్ రెస్టారెంటూ శ్రీ బోస్ మరణవార్త తెలియడంతోడనే మూసివేయబడినాయి.

'నిరంతరం జైలులోనే!'

శ్రీ సుభాష్‌బోస్ 13-వ ఏటనే భారతదేశంలోని పుణ్యక్షేత్రాల యాత్రకు వెళ్లాడనీ, తర్వాత తలిదండ్రులు కుటుంబం పరిస్థితులు తెలియచేయగా కష్టపడి చదివి కేంబ్రిజ్ వచ్చి ఐ. సి. ఎస్. పట్టం పొందాడనీ, ఆయన ఉద్యోగంలోనే ప్రవేశించినట్లయినే చాలా ప్రత్యేకతను గడించుకొనేవాడనీ, కాని రాజకీయాలలో ప్రవేశించి నిరంతరం జైలులోనే గడిపాడనీ 'ఈవెనింగ్ స్టార్' విలేఖరి వ్రాశాడు.

శ్రీ బోస్ మరణవార్త నిజమా అబద్ధమా అని ధృవపర్చుకోవడానికి ఇండియా ఆఫీసు ఆదుర్దా పడుతోందని తాను భావిస్తున్నట్లుకూడా అతడు వ్రాశాడు.

శ్రీబోస్ క్విస్లింగ్‌కాడు దేశానికి శత్రువుకాడు

భారతీయులు శ్రీ సుభాష్ చంద్రబోస్‌ను క్విస్లింగ్‌గా పరిగణించరు. పండిత జవాహర్‌లాల్ నెహ్రూ ఈమధ్యనే ఈ అభిప్రాయం వెలిపుచ్చాడు. శ్రీ బోస్ దేశానికి శత్రువుకాడని మహాత్మాగాంధి 'హరిజన్'లో వ్రాశాడు. ఢిల్లీ వర్గాలలో ఈ అభిప్రాయాలే ప్రబలంగా ఉన్నాయి.

సోవియట్ పత్రిక మిడిమిడి జ్ఞానం

'రెడ్ స్టార్' అనే సోవియట్ పత్రిక శ్రీ సుభాష్ చంద్రబోస్ 1916 నుంచీ జపాన్ వారి ఏజెంటుగా ఉంటున్నాడని వ్రాసి భారతదేశం విషయమై తనకున్న మిడిమిడిజ్ఞానం ప్రదర్శించింది.

ఇది అబద్ధమనీ, రసవిహారిబోస్ అనే ఆయన ఒకడు ఒక జపాన్ వనితను వివాహం చేసుకొని టోకియోలో స్థిరపడిపోయాడనీ, ఈ రెండుపేర్లు ఒకటే అనే భ్రమతో 'రెడ్ స్టార్' అట్లావ్రాసి ఉంటుందనీ ఢిల్లీలో అభిప్రాయపడుతున్నారు. శ్రీ సుభాష్‌చంద్రబోస్‌కు జపాన్ వారికి గల సంబంధం ఎటూచ్చీ నాలుగోళ్లనాడే ఏర్పడింది.

1916-లో శ్రీ సుభాష్‌చంద్రబోస్ ఐ. సి. ఎస్. పరీక్షకు చదువుతున్నాడు.

భారతదేశములో ఫాసిస్టుగూఢచారి దళ చర్యలు సాగుతూవచ్చాయనీ, భారత నాయకులను ఆపజూపానికి తిప్పకోవడానికి ప్రయత్నాలు జరిగాయనీ, కూడా, 'రెడ్ స్టార్' వ్రాసింది. ఇది అబద్ధమనీ, ఆ గూఢచారుల వన్నాగాలు భారత రాజకీయ నాయకులవద్దకంటే బ్రిటిష్ పరిపాలకవర్గం వద్దనే ఎక్కువ సాగాయనీ పూనాలో కాంగ్రెసు వారులు అభిప్రాయ పడుతున్నట్లు మా ప్రత్యేక విలేఖరి వ్రాశాడు.

శ్రీబోస్ ఇల్లు వేలం: ఒక్కరూ పాడలేదు!

కలకత్తా ఎల్జిన్‌రోడ్డులో ఉన్న శ్రీ సుభాష్‌చంద్రబోస్ ఇల్లును వేలం వేయడానికి జరిగిన రెండో ప్రయత్నం కూడా విఫలమైంది. ఆ యిల్లును కొనేందుకు ఎవరూ ముందుకు రాలేదు. మొదట ఆగస్టు 15 న వేలం వేయడానికి నిర్ణయమైంది. పాడేవారెవరూ లేకపోవడంవల్ల వేలం నిన్నటికి వాయిదా పడింది. నిన్న ఇద్దరు వచ్చారుగాని ఆస్తిలో నాలుగోవంతే కావాలని ఒకరూ, వందరూపాయలకు మించి ఇవ్వనని ఒకరూ అనడంవల్ల ఈసారీ వేలం జరుగలేదు. 24 పరగణాల జిల్లాకలెక్టరు ఇక ఈవిషయమై తీసుకోవలసిన చర్యను తీసుకోవలసిందని డివిజనల్ కమిషనర్‌కు వ్రాశాడు.

పూనాలో హర్షం

శ్రీ బోస్ ఇల్లును వేలంపాడడానికి ఎవ్వరూ ముందుకురాలేదని వార్త పూనా కాంగ్రెస్ వారులలో హర్షం కలిగించిందని 'ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి'.

నేరస్థుని పరారీ

బెజవాడ, ఆగస్టు 17: యర్లై లోకనాథమనే నేరస్థుడు ఇక్కడి ఆస్పత్రిలో ఉండగా బేడీలు బద్దలుకొట్టుకొని పోలీసు కాపలాలోనుంచి తప్పుకు పారిపోయినాడు. ఇతడు 35 సంవత్సరాలవాడు, 8 సార్లు జైలుకు పోయాడు. మద్రాసులో రెండు నేరాలుచేసి తప్పించుకు తిరుగుతూండగా బెజవాడ పోలీసువారు అనుమానించి వాకబుచేసి అరెస్టు చేశారు.

కృష్ణాజిల్లా కార్మికసభ

బందరు, ఆగస్టు 20: పైడు అప్పల స్వామిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం తిలక్ చౌకులో కార్మిక మహాసభ జరిగింది. జిల్లాలోని 20 కార్మికసంఘాల వారు చేసిన యీసభకు ఇందు వేలమంది కార్మికులు హాజరైనారు. తోట నరసయ్య నాయుడుగారు కార్మికుల స్థితిగతులను గురించి ఉపన్యసించారు. సభ ఆదివారానికి వాయిదా పడింది.

న్యూస్ ప్రింటు (రఫ్‌కాగితం) కంట్రోల్

కనీసం ఆరువారాలలో పోతుంది

పెట్టుబడికంట్రోలు- కంపెనీ 'లా' సవరణ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ ఆగస్టు 23: కంట్రోలువస్తువులలో ముందుగా న్యూస్ ప్రింట్ (పేచు కాగితము) కంట్రోలు పోతుందని యిక్కడ సంగతి సందర్భాలు తెలిసినవారు చెపుతున్నారు. ఈ కంట్రోలు వస్తువులను రెండురకాలుగా విభాగించినారని చెప్పవచ్చును. ఆయా సంఘాలవారి భద్రతకోసము కొన్ని వస్తువులకూ దేశములో ఆర్థికావసరములకోసము కొన్ని వస్తువులనూ కంట్రోలు చేసినారు. న్యూస్ ప్రింటు (పేచుకాగితము) పెట్రోలు, రబ్బరు, ఆహారపదార్థాలు — టెక్స్‌టయిల్స్ (వస్త్రాలు) మొదలయినవి ఒకటోరకము కంట్రోలుకు సంబంధించినవి. ఈ పదార్థాల సరఫరాను పట్టిన్నీ విరివిగా దొరకడాన్ని పట్టిన్నీ కంట్రోలు పోతుంది. న్యూస్ ప్రింటు (పేచుకాగితము) పెట్రోలు-రబ్బరువున్నూ సమృద్ధిగా దొరుకుతవనిన్నీ కనీసము ఆరువారాలలో ఈ వస్తువుల కంట్రోలు పోతుందనిన్నీ తెలుస్తూఉంది.

ఎనుమతి దిగుమతి అయ్యే వస్తువులు కంట్రోలు రెండోరకము. అది హిందూదేశార్థికావసరాల కోసము పెట్టినవి. అందువల్ల ఆ వస్తువుల కంట్రోలు కొంతకాలం ఉండకతప్పదు. యుద్ధసమయములో అనేక పరిశ్రమలు ఆరంభము అయినవి. వాటిని కాపాడడము కోసము దిగుమతి అయ్యేవస్తువుల మీద కంట్రోలు ఉండవలెను. ఈ రెండో రకము వస్తువులకు సంబంధించిన కంట్రోలు ఆయా దిగుమతి అయ్యే వస్తువుల మీద ఎంతెంత సుంకాలు వేయవలసిందన్నీ గవర్నమెంటువారు నిర్ణయము చేసిన తరువాత కంట్రోలు ఎత్తివేయడము జరుగుతుంది. యుద్ధానంతరము భారతదేశావసరము కోసము ఏయే వస్తువుల మీద ఎంతెంత సుంకము వేయవలసింది విచారించి నివేదికను తయారు చేయడానికి స్పెషల్ డ్యూటివీద ఒక అధికారిని రెండు సంవత్సరాల కిందటనే ఇండియా గవర్నమెంటువారు నియమించినారు. ఆ నివేదిక తయారు అయింది. దానిని ఇండియా గవర్నమెంటువారు పరిశీలనచేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి ఆయావస్తువులమీద ఇప్పుడు విధిస్తూఉన్న సంరక్షణ సుంకాల నిర్ణీతకాలమున్నూ అయిపోతుంది. గవర్నమెంటువారి కోరికను అనుసరించి అనేక కొత్తపరిశ్రమలు ఆరంభమయి పయికివచ్చినవి. వాటిని కాపాడవలసి ఉంది. అందుకోసము సర్మసంటు టారీఫ్ బోర్డు ఉంటుంది.

ఆయా పరిశ్రమలను కాపాడడముఅంటే పెట్టుబడిని కంట్రోలు చేయడమున్నూ ఇప్పుడు అమలులోఉన్న కంపెనీ 'లా'ను సవరణంచేయడమున్నూ జరగవలెను. యుద్ధానంతరపారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడి కంట్రోలు చాలా ముఖ్యమయిన విషయము. ఆయాపరిశ్రమలకు లైసెన్సుల కంట్రోలున్నూ పెట్టుబడి కంట్రోలున్నూ ఆచరణములో పెట్టినముంచి పెట్టుబడిదారుల సర్వాధికారమున్నూ, పెట్టుబడిదారులు విపరీతముగా లాభాలు సంపాదించడమున్నూ పోతుంది. భారతదేశము పారిశ్రామికము చేయడానికి ముందుగా అవసరమయిన ఈ కంట్రోలు పద్ధతిని ఆచరణలో పెడుతామని గవర్నమెంటువారు ప్రకటించినారు. పెట్టుబడి కంట్రోలు విషయము నిర్ణయము చేయడాని కోసము నేషనల్ ఇన్‌వెస్టు మెంటుబోర్డును ఏర్పాటు చేయడమవును.

పెట్రోల్ రేషన్ మాసాంతానికి ఆఖరు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఈ మాసాంతానికి పెట్రోలు రేషనింగు ఎత్తివేయవచ్చును. రవాణా సౌకర్యాలకోసమున్నూ ఎన్నికల సౌకర్యము కోసమున్నూ యీ రేషనింగ్ తీసివేస్తారు.

కేంద్ర శాసనసభకు అసఫాలీ సతీ ఢిల్లీ అభ్యర్థి

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఢిల్లీకి త్వరలో కేంద్ర శాసనసభకు అభ్యర్థిని నిర్ణయించవలసి ఉంది. హిందూ మహాసభవారు అభ్యర్థిని నియమిస్తారో లేదో తెలియదు. కాంగ్రెసు అభ్యర్థిని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు నియమించవలసి ఉన్నప్పటికిన్నీ ఇక్కడ కాంగ్రెసువారులు కొంతమంది ఢిల్లికి అసఫాలీ సతీ మజిని కాంగ్రెసు అభ్యర్థినిగా ఏర్పాటు చేయవలెనని అభిప్రాయ పడుతున్నారు. ఈమె 1942 వ సంవత్సరము నుంచీ పరాకీ అయిపోయింది. ఆమెను ఏకగ్రీవముగా ఎన్నుకోడముతో ఆమె చేసిన త్యాగాన్నీ కృషినీ గౌరవించినట్లు అవుతుందనిఇక్కడి కాంగ్రెసువారుల విశ్వాసము. కేంద్ర శాసనసభకు ఢిల్లికి ఒకస్థానము ఉంది.

పార్లమెంటు చర్చ

(1-వ పేజీ తరువాయి)

భద్రతా సంఘపు దృష్టిలోకి తీసుకు రావడానికి నిర్ణయించిన క్లాజులు ముఖ్యంగా గమనించదగినవి. ఈ పరిస్థితులలో ప్రణాళికమ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తారనే ఆశిస్తున్నాను."

ఉత్తర బోర్నియో

జపాను సేనలు తరలిపోయిన తర్వాత ఉత్తర బోర్నియోపై బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యక్షాధికారాన్ని స్వీకరిస్తుందని, ఈ విషయమై రాయబారాలు జరుగుతున్నవనీ బ్రిటిష్ వలసరాజ్య శాఖామంత్రి జార్జి హాల్ తెలియజేశాడు.

మూలప్రాచ్య సహాయనిధికి విరాళం మంజూరు చేయవలసిందని ప్రభుత్వంపార్లమెంటును కోరుతున్నట్లుకూడా జార్జిహాల్ తెలియజేశాడు.

హాంకాంగ్ భవిష్యత్తు

జపానువారు లొంగిపోగానే హాంకాంగ్‌పై అధికారం స్వీకరించడానికి బ్రిటిషుప్రభుత్వం సన్నాహపడుతున్నదా అని మాజీప్రధాని చర్చిల్ కామన్సుసభలో ప్రశ్నించాడు. మూలప్రాచ్యంలో బ్రిటిషు సామ్రాజ్యభాగాలపై అధికారానికి భంగమేదీ రాకూడదని ఇదివరలో ప్రభుత్వం చేసిన ప్రకటనలన్నీ జ్ఞాపకం వున్నవని ప్రధాని ఆట్లీ సమాధానం చెప్పాడు. హాంకాంగ్‌లో శత్రుసేనల లొంగబాటుకు ఏర్పాట్లు జరుగుతున్నవనీ, ఆ దీవిలో బ్రిటిషుపరిపాలనను తిరిగి స్థాపించడానికి స్థానాలు పూర్తిగా తయారైనవనీకూడా ఆట్లీ అన్నాడు.

ఆట్లీ సమాధానం చర్చిల్‌కు సంతృప్తి కలిగించింది. అంతట చర్చిల్, దూరప్రాచ్యాలలోని బ్రిటిషుసామ్రాజ్యభాగాల భవిష్యత్తునుగురించి కెయిరోసమావేశంలో చేసిననిర్ణయం ప్రభుత్వానికి గుర్తువున్నదా అనికూడా ప్రశ్నించాడు. గుర్తువున్నదనీ, వాటిని దృష్టిలో పెట్టుకుంటామనీ ఆట్లీ అన్నాడు.

సైన్యోద్వాసన

సేనలకు, యుద్ధపరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు త్వరలో ఉద్వాసన చెప్పేవిషయమైకూడా బ్రిటిషుప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. రానున్న రెండు నెలలలో 15,50,000 మంది కార్మికులను పనినుంచి తొలగిస్తారు. సైన్యశాఖలనుంచి ఈ సంవత్సరం లోపుగా 9 లక్షలమంది పురుషులను, లక్షమంది స్త్రీలను తొలగించివేస్తారు.

బాల్కన్‌రాజకీయాలు

1 వ పేజీ తరువాయి

ములకు తెలియచేయవలసియిన దని కూడా బిర్నెస్ గారు వెల్లడించారు.

ప్రస్తుతం రుమేనియాలో యేర్పడియున్న ప్రభుత్వవర్గము రుమేనియాలోని అత్యధిక ప్రజాపక్షములకు ప్రతినిధివర్గముగాలేదని బ్రిటిషుదేశాంగ కార్యదర్శియగు ఎర్నెస్టు బెవిను గారు ఇటీవల కామన్సుసభలో వెల్లడించారు.

రుమేనియా విషయములో నాయకత్రయ విభేదం

రుమేనియాదేశపు సాంత స్వదేశాంతర్వ్యవహారములలో బయటి రాజ్యాలవారు జోక్యము కలుగజేసికొనుట కూడదనే అభిప్రాయమును రష్యా వెల్లడించుచున్నది.

గ్రీసులో జరుగనున్న ఎన్నికల విషయంలోకూడా జోక్యం కలుగజేసికొనరాదని రష్యాపత్రికలు వ్రాయుచున్నవి. రుమేనియా రాజవంశమువారు ప్రస్తుతం అధికారంలోఉన్న ప్రధానమంత్రిని అతని మంత్రివర్గమును తొలగించవలెనని ఎదురు తిరిగి ధిక్కరిస్తున్నారు.

మైకేలురాజు తిరుగుబాటు కర్తకనాయకుడగు మనియూగారున్నూ లిబరలు నాయకుడు బ్రాటియానూయున్నూ అంచగా నిలువబడగలరు. వీరిద్దరికి అమెరికా ఇంగ్లాండులయెడ అభిమానము మెండు. కాని ఇప్పటికారంలో ఉన్న గ్రోజాప్రధానికి రష్యాప్రభుత్వముయొక్క ఆదరణాభిమానములు కలవు.

గ్రీసులో ఎన్నికలు, బ్రిటిషు అజమాయిషీ : రష్యా అధిక్షేపణ

గ్రీసులో కొత్త ఎన్నికలు జరుగుచున్నవి. అల్లరులు పోరాటములు లేకుండా ఎన్నికలు సవ్యముగా జరుగునట్లుగా చూచుటకై ఇంగ్లాండునుండి అమెరికా నుండికొందరు అజమాయిషీ దార్లను గ్రీసుకు పంపించారు. ఈ విధంగా గ్రీసులోని ప్రజల ఎన్నికలయందు బయటి రాజ్యాలవారు జోక్యము కలుగజేసికొనుట తప్పు అని రష్యా ప్రభుత్వం ఆక్షేపించుచున్నది. గ్రీసులోనికమ్యూనిస్టుపార్టీవారు ఈ ఎన్నికలలో పాల్గొనుటకు నిరాకరించి ఎన్నికలను బహిష్కరించారు. ఈ ఎన్నికలను అజమాయిషీ చేయుటకు తాను జోక్యము కలుగజేసికొనవలెనని రష్యా ప్రభుత్వం నిరాకరించింది. గ్రీసులో ఫాసిస్టుపక్షము వారు యితర పార్టీలను ఎక్కువగా బెదరించుచున్నారని రష్యాపత్రికయగు ఇజ్వేష్టియా వ్రాసినది.

గ్రీసులోని నిజపరిస్థితులను బ్రిటిషువారి తెరుకపరచుటకై గ్రీసులో ని

అబ్దుల్‌క్వయాం చర్య

సర్దార్ పటేల్ విమర్శ

పూనా, ఆగస్టు 23: కేంద్ర శాసనసభలో కాంగ్రెసు డెప్యూటీ లీడరుగా పనిచేయున్న అబ్దుల్ కయూం ముస్లిం లీగులో చేరడానికి నిశ్చయించుకొన్న సందర్భాన సర్దార్ వల్లభాయిపటేల్ ఇచ్చింది ప్రకటనను పత్రికలకు విడుదల చేశారు:

"అబ్దుల్ కయూం లీగు నాయకునికి వ్రాసిన లేఖను నేడు పత్రికలలో చదివాను. జులై 11 న, 14 న న్యూఢిల్లీ సమావేశంగూర్చి అతను కావించియున్న ప్రకటనలుకూడా చదివాను. కాని వాటిని ఏమాత్రమూ సమన్వయం చేసుకోలేకపోతున్నాను. నాకాశ్చర్యం కలిగించే దేమిటంటే, పరపక్షం చేరదలచాననే సంగతి లీడరు అయిన భులాభాయ్ దేశాయ్ నైనా తెలపడం తనవిధి అని ఇతడు గుర్తించలేక పోయాడు. పక్షం మార్చుకోవడంవల్ల, వీరిజాతికూడా అమాంతంగా మారిపోతుందేమో!

కాంగ్రెసువారికి ఈ విషయాన్ని గూర్చి విశిష్టమైన అభిప్రాయం ఉండాలి. హిందువులు ముస్లింలు వేరువేరు జాతులని మనం తలపోయడానికి వీల్లదు; మత విధేదాన్ని అనుసరించి భారతదేశాన్ని విచ్ఛేదంచేయడానికి మనమెన్నటికీ ఒప్పుకోము. మనమందరమూ ఏక ఖండమైన భారతదేశానికి చెందినవాళ్లము. హిందువులు మైనప్పటికీ లేక ఏ ఇతరమతస్థులు మైనప్పటికీ మన అందరిదీ ఒకజాతి.

స్వయంనిర్ణయ సూత్రానికి కాంగ్రెసు వెనుకనే ఒప్పుకుంది. 1942, ఆగస్టు 8 న చేసిన తీర్మానము ఈ విషయంలో చుదిమెట్టుదాకా వెళ్లింది. ప్రతి కాంగ్రెసు సేవకుడూ ఈ తీర్మానానికి కట్టుబడి ఉండాలి; కాని, కాంగ్రెసు తీర్మానాన్ని మారుస్తేనే తప్ప, ఇంకా కిందికి దిగిరావడానికి ఏ కాంగ్రెసువారికి అధికారంలేదు.

ఈ విషయంలో నా అభిప్రాయం నిశ్చితమైపోయింది.

రాష్ట్ర స్వాతంత్ర్యము, మైనారిటీల హక్కులు, ఈ రెంటినికూడా ఆ తీర్మానములో ఉద్గడించాము. అటుమైని, సిఖ్ వర్గానికి లాహోర్ కాంగ్రెసులో చేసిన వాగ్దానాన్నికూడా, మనం మరువరాదు. మనం నిజమైన ప్రజాతంత్రవాదులమైతే, అల్పసంఖ్యాక వర్గానికి చెందినవాణ్ణి అనే న్యూనభావం దేశంలో ఎవ్వరికీ లేకుండా చెయ్యాలి. ఈ గమ్యానికి చేరవలెననే కాంగ్రెసు ఇంతకా

కావలెను

హైస్కూలు తరగతులకు బోధించుటకు వెంటనే ఒక ఉర్దూ ముస్లీ కావలెను. వివరములకు : ప్రిన్సిపాల్, నోబుల్ హైస్కూల్, మచిలీపట్టణము.

నోటీసు

Notice Under Sec 72 of the Indian Partnership Act 1932.

"అవ్వారు బాలవీరన్న సన్స్, బెజవాడ" అనే పేరుతో జరుగుచున్నట్టి భాగస్వామ్యములో, అవ్వారు అన్నప్ప అనే వర్కింగు పార్టనరు 1-8-45 తేదీ లగాయతు వైదొలిగి పోయినాడు. కాబట్టి సదరు భాగము అప్పులతో గాని, ఆస్తులతో గాని ఆతనికి యెట్టి సంబంధములేదని యిందుమూలముగా యెల్లరకు తెలియజేయడమయినది.

బెజవాడ. 16-8-45 } (Sd)అవ్వారు కోటయ్య, Sole Proprietor.

ప్రకటన

ఒక సినిమా ప్రొప్రయిటరు గంటా సూర్యనారాయణగారి ఫిర్యాదు మీద క్రి॥ప్రా॥కో॥ 349 శెక్షను ప్రకారము చోరీయింట్లో జరిపబడుట నేరములక్రింద నేర మెనర్చినట్లు ఆలమూరు సబ్ మేజస్ట్రీటు గారిచే రిఫరుచేయబడిన నల్లమిల్లి పేరిరెడ్డి మరి యిద్దరియొక్క కేసు విషయములో, రాజమండ్రి సబ్ డివిజనల్ మేజస్ట్రేటు గారు వారిని విడుదల చేయుచు, 21-7-45 తేదిన తీర్పు చెప్పియున్నారు.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన వెవిళ్లవలన ఆకలి తగ్గుట, బరువైనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేక బాధలు పడుదురు. వీటి అన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికి ఫిలిప్సు మిల్కు-ఆఫ్ మెగ్నీషియా (Phillp's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లుగట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లమును (Acid) కడుపులోఅపాకరకరమైన ఏవిధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టిరచివేయును.

ఫిలిప్సు మిల్కు-ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుమంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను పెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచిదుకాణములలోను కెమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు, మంచి వైనగల మాత్రలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణీస్త్రీలకు యెక్కువ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి వికారములను నష్టించును. M-33.

ఒక అద్భుత సృష్టి

మాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మాజిక్, మెగ్నెటిజం శక్తివల్ల తయారుచేయబడింది. దీనినుంచుకున్నవారెవరుగాని ఎంత రుస్సాగ్రస్థమయిన అభిప్రాయమైనా సాధించగలరు. ఇది మిత్రు అపాయంనుంచి గాని, అనారోగ్యంనుంచి గాని కాపాడును. దుష్టగ్రహదోషం తగలదు. ఈ ఉంగరం ధరించినవారికి పురుషుడుగాని, స్త్రీగాని ఎంతటిగర్విష్టులుగాని, కఠినహృదయులుగాని మిక్కిలి విధేయులై యుంటారు. అంతే కాదు, వీరిపరోక్షం వారికి దుర్భరంగా ఉంటుంది. మీరు ప్రణయంలో, వ్యవహారంలో, నౌకరీలో విజయంపొంది కావలసినంత డబ్బు చేస్తారు. కొద్దిలో చెప్పాలంటే ఇది మీకు అంగరక్షకు. ఒకమారు ఉపయోగించి తొలిరాత్రే ఫలితాలను చూడండి.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 (అన్యథా బుజుకైనయెడల ధర వాపసు).

Prof. J. P. GUPTA,
7(2-102) Beat No. 39/5, LAHORE

ఆరోగ్యము, బలము, ఆనందమునకు



మాత్రమే వాడుడు.
బహుమతులకూపనులతో ప్రతిబోట అమ్మబడును.

కుష్ఠు, బొల్లి

పరైదా పేహచ్చలు, పెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స : క్యాటలాగు ఉచితము, డి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, ఇ. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ప్రపంచశాంతికి ఆయుధవిసర్జన అవసరము

గాంధిజీ దౌర్జన్యరహిత అహింస అనుసరణీయం

శాంతినికేతనము, ఆగస్టు 21 : యుద్ధములో నిజముగా గెల్చినవాడున్నూ శాంతి సంపాదించినవాడున్నూ గాంధీ మహాత్ముడు ఒక్కడే అని ప్రొఫెసర్ టాన్‌యన్ షెన్ అన్నాడు. ఈయన విశ్వభారతీ విద్యాలయములో చీనా ఇండియన్ విద్యాశాఖ చాలకుడు. ఈయనను అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ప్రశ్నించగా పైవిధముగా ప్రారంభించి ఈ విధముగా చెప్పినాడు. "మనకు నిజముగా శాంతి కావలెను అనుకొనేట్లయితే దౌర్జన్య హేతువులయిన అన్నిరకాల ఆయుధాలనూ విసర్జించి అహింసా సిద్ధాంతాన్ని అనుసరించవలెను.

ప్రపంచశాంతి స్థాపనకు ఇండియా చైనాలు ఎక్కువగా పాటుపడతవని ప్రొఫెసర్ టాన్ అభిప్రాయము. ఈరెండున్నూ చాలాపెద్ద దేశాలు అయినందువల్లనూ ఎక్కువ జనాభా ఉన్నందువల్లనూ కాదు. ఈ రెండు దేశాల పరంపరాగత విజ్ఞానమూ-ఉపజ్ఞ-సభ్యతలు ఎక్కువగా ప్రపంచశాంతికి తోడుపడుతవని ఆయన చెప్పినాడు.

"ఈ యుద్ధముతో ఇక ప్రపంచములో యుద్ధాలులేకుండా పోవలెనని ప్రార్థింతాము.

ఈ సందర్భములో చైనాకు అమెరికా సంయుక్త రాష్ట్రాలవారున్నూ బ్రిటీషువారున్నూ సోవియెట్ రష్యావారున్నూ చేసిన సాయానికి అభినందిస్తున్నాను. విశేషించి హిందూ ప్రజలకు కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. ఇంతకాలమున్నూ చైనీయుల బాధలవిషయములో ఎంతో అనుకంప చూపించినారు. జపాను వాండ్లు చైనామీద దండెత్తినందుకు మొట్టమొదట నిరసించిన భారతీయుడు కీర్తికాయుడు రవీంద్రనాథటాగూరు. ఈ నాడు అధర్మాన్ని ధర్మము జయించింది. అన్యాయాన్ని న్యాయము జయించింది. రాక్షసాన్ని మానవత్వము జయించింది. ఈ సమయములో గురుదేవుడు టాగూరు కవి వరేణ్యుడు జీవించి ఉన్నట్లయితే ఎంత సంతోషించి ఉండేవాడో! చైనా జయించినందుకు ఆయన ఆత్మ సంతోషిస్తుందని నా అభిప్రాయము.

యుద్ధము అయిపోయినప్పటికిన్నీ నోరులేని ప్రజల బాధలన్నీ అట్లాగే కొంతకాలము ఉండేటట్లుగా కనబడుతున్నవి. ఒకవేళ బహుకాలము అట్లాగే ఉండేటట్లు ఉండవచ్చును. యుద్ధము జరుగుతూ ఉన్న సమయములో వివిధ రాజ్యనాయకులూ చేసిన ప్రకటనలనూ ఉపన్యాసాలనూ ఆచరణలో పెట్టవలెను. ఇప్పుడు వారందరూ శాంతి స్థాపనకు తమకుతోచినట్లు చూస్తున్నారు. యుద్ధములో గెలవడముకన్నా శాంతిస్థాపనము మహాజటిలమయినపనిగా వారికి కనబడుతున్నది.

యుద్ధము ఆరంభము అయింది మొదలు ఇంతవరకున్నూ యెంతోమందునుండు సామాగ్రి ఖర్చు అయిపోయింది. చివరకు రెండు ఆటంబాంబులతో యుద్ధము సమాప్తము అయింది. ఈ రెండు ఆటంబాంబులున్నూ మానవత్వాన్ని నిలవబెట్టినవి.

మనకు నిజముగా శాంతి కావలెనను కొనేట్లయితే సమస్తాయుధాలనూ అన్నిరకాల మందుగుండు సామగ్రులను విసర్జించవలెను. దౌర్జన్యరహిత అహింసా సిద్ధాంతాన్ని అనుసరించవలెను. ఈ సమయములో జయించినవాడున్నూ శాంతిప్రియుడున్నూ గాంధీమహాత్ముడు తప్ప మరొకడు కాడుఅని అనకతప్పదు" అని ప్రొఫెసర్ టాన్ చెప్పినాడు.

ప్రొఫెసర్ టాన్‌యన్‌షెన్ ఆర్. యన్. టాగూరు విశ్వభారతి తిరపున అభినందన వార్తను చియాంగ్ కేషెక్‌కు పంపించినారు.

ఆహారధాన్యాల కంట్రోలు

త్వరలోతొలిగేఅవకాశంలేదు

బొంబాయి, ఆగస్టు 20: భారత ప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడు సర్ జ్వాలా ప్రసాద్ శ్రీవాస్తవగారు గత వారం బొంబాయికి వచ్చి ఆహార సలహా సంఘసభ్యులతో దేశంయొక్క ఆహారస్థితి గూర్చి చర్చించినపుడు ఆహార ధాన్యాల కంట్రోలు నియమాలు త్వరలో తొలగే అవకాశం యిప్పట్లో లేదని చెప్పారు. దేశంలో ఆహార ధాన్యాలను విశేషంగా నిలవచేసి ఉంచాలనే ఉద్దేశ్యంతో బొంబాయిలో 50000 టన్నుల ధాన్యాలు ప్రభుత్వపు కొట్లలో ఉంచబడియుండుట సర్ జ్వాలా ప్రసాదు తనిఖీ చేసెను.

ఆహార ధాన్యాలను ఎక్కువ పండించాలనే ప్రచారం ఎంతవరకు ఫలించినదో ఆయన సంగ్రహంగా భారత వాణిజ్య సంఘసభ్యులకు తెలిపినాడు. మిలిటరీవారు కొల్చిన కూరలతోటలు కోళ్లనుపెంచే శాలలు సివిలియనులకు ఉపయోగపడును.

పేరుసెనగల విషయమై ఆయన ప్రస్తావిస్తూ దేశంలో వేరుసెనగలు విశేషంగా ఉండనీ దానిమూలాన వనస్పతి పరిశ్రమను చాలా అభివృద్ధి పరుచుటకు భారత ప్రభుత్వం ఉద్దేశించి ఒకకమిటినికూడా నియమించియున్నదనీ ఆయన అన్నాడు. బర్మాతో సామాన్యమైన వ్యాపారహక్కులు భారత వర్తకులకు ఉండేలాగున చేయటానికి యత్నింపగలనని ఆయన చెప్పాడు. (ఆ. ప్రె.)

ఎన్నికలలోపాల్గొనడం

హిందూమహాసభకు-షియాసభకు తేలలేదు

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 18: నిన్నటిదినము ఇక్కడ జరిగిన హిందూమహాసభ వర్కింగ్ కమిటీవారి సమావేశములో రానున్న ఎన్నికల విషయమై ముఖ్యముగా చర్చ జరిగింది. ఎన్నికల విషయములో సభ్యులకు తీవ్రమైన అభిప్రాయ భేదాలు వచ్చినట్లు తెలుస్తూ ఉంది. హిందూమహాసభ ఎన్నికలలో పాల్గొనరాదని ఒకము తావారి అభిప్రాయము. హిందువులు అల్పసంఖ్యాకులుగా ఉన్న రాష్ట్రాలనుతప్పిస్తే తక్కినచోట్ల హిందూ మహాసభవారు ఎన్నికలలో పోటీచేసేట్లయితే జాతీయ ఐక్యతకు భంగము వస్తుందనిన్నీ అందువల్ల కాంగ్రెసువారి నే ఎన్నికలలో పాల్గొననీయవలెననీ ఈ ముతావారి అభిప్రాయము. ఈ విషయము యింకా చర్చ పానుతూనే ఉంది.

ఇదే విధముగా కిందటివారము లఖనోలో జరిగిన యూపద్భారత షియా రాజకీయ సభవారున్నూ ఎన్నికలలో షియా ముసల్మానులు పోటీచేయడమా చేయకపోవడమా అనే విషయము చర్చించినారు. వారున్నూ ఇదమిత్థముగా తేల్చలేకపోయినారు. అన్ని పార్టీలవారి షియా సమావేశము దసరాలో తిరిగి లఖనాలో జరుగుతుంది. అప్పుడా విషయము చర్చించి నిర్ణయించదలచినారు. దేశములో ఉన్న షియాసంఘముకు సంబంధించినవారి నందరినీ ఆసమావేశానికి ఆహ్వానించదలచినారు. అరుసరు షియానాయకులను కూడా ఆహ్వానించనిశ్చయించినారు. వారిలో జిన్నాయున్నూ ఒకడు. సర్ సుల్తాన్ అహమ్మద్-రజాఘుజన్ ఘరాలీఖాన్-సర్ ముజఫ్ రాలీఖాన్ - నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్ - నవాబ్ బహదూర్ ఆఫ్‌ఖార్జీ డాబాద్ - మహమ్మదాబాద్ రాజా - సర్ మీర్జాఇస్మాయిల్.

ఓటర్ల జాబితాలకు కాంగ్రెస్ శ్రద్ధచూపాలి

ఆచార్య కృపలాని ప్రకటనము

బొంబాయి, ఆగస్టు 20: రానున్న ఎన్నికలవిషయములో ఓటర్లకు మొదటి సూచన కాంగ్రెసు చేసింది. కాంగ్రెసు జనరల్ సెక్రటరి ఆచార్య జె. బి. కృపలాని "కాంగ్రెసువారు అందరున్నూ రాష్ట్రీయశాసనసభల ఓటర్ల జాబితాలలోనూ, కేంద్రశాసనసభా ఓటర్ల జాబితాలలోనూ అందరు ఓటర్ల పేర్లూ సరిగా నమోదుఅయ్యేట్లు శ్రద్ధ వహించవలసింది. ఇందుకు ప్రతి కాంగ్రెసుసంస్థయున్నూ పాటుపడవలెను. ఒక్క స్త్రీఓటరు పేరు నయినా పోనీయకుండా జాగ్రత్తగా పరిశీలించి స్త్రీఓటర్ల పేర్లన్నీ ఓటర్ల జాబితాలో నమోదుఅయ్యేట్లు చూడవలెను" అని తెలియజేసినాడు.

ఆయా రాష్ట్రీయ కాంగ్రెసుసంఘాల వారికి సర్క్యులరు ఉత్తరముమూలకముగా కృపలాని ఈ విధముగా తెలియజేస్తున్నాడు.

"ప్రతిరాష్ట్రములోనూ రాష్ట్రీయ శాసనసభలకున్నూ, కేంద్ర శాసనసభలకున్నూ ఓటర్ల జాబితాలను ప్రభుత్వము వారు తయారుచేస్తున్నవిషయము బహుశః మీకు తెలిసే ఉండవచ్చును. ఈ కొత్త ఓటర్ల జాబితాలలో ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని అనుసరించి ఎవరెవరిపేర్లుఓటర్ల జాబితాలో చేరవలెనో వారివారి పేర్లు ఓటర్ల జాబితాలో చేరేటట్లు చూడవలెను. స్త్రీఓటర్ల పేర్లుఅన్నీ ఓటర్ల జాబితాలో చేరేటట్లు చూడవలెను. చదవనూ వ్రాయనూ నేర్చిన ప్రతిస్త్రీయున్నూ ఓటరు అయ్యే హక్కుఉందని మీకు తెలుసునని అనుకొంటున్నాను. ఈ సందర్భంలో ఈపనికి స్త్రీప్రచారకులను నియమించడముకూడా అవసరమే. ఈ సందర్భములో ప్రతిరాష్ట్రమువారున్నూ వారు చేయతగిన సంతపనిని సంపూర్ణముగా చేస్తారని విశ్వసిస్తున్నాను.

"కొత్తగా ఆరంభించిన కాంగ్రెసు సంస్థలవారున్నూ యింకా యితర కాంగ్రెసు సంస్థలవారున్నూ యింతవరకూ వసూలు చేసిన మొత్తాలను యీనాటి కమిటీలవారు ఖర్చుచేయరాదు. సభ్యులను చేర్పించడానికి నూటికిపదివంతులచొప్పునమా త్రము ఖర్చుచేయవచ్చును.

కవిసార్వభౌమునకు సన్మానము

దేశభక్తుని అధ్యక్షతన గుంటూరు పౌరసత్కారం

గుంటూరు, ఆగస్టు 20: "ఈ దినము నా జీవితములో ఒక సుదినము. సర్వదా స్మరణీయము" అని మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, ఆంధ్రవ్యాస, వేదవిద్యా విశారద, అభినవ శ్రీనాథ, కవిసార్వభౌమ, బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు నిన్న సాయంత్రం పురపాలకసభవన ఆవరణలో దేశభక్త కొండా వేంకటప్పయ్యగారి అధ్యక్షతన జరిగినసన్మానసభలో కృతజ్ఞతావాక్యాలు చెప్పారు. సభకు పురప్రముఖులు, స్త్రీలు, ఉద్యోగులు పలువురు వచ్చారు.

బ్రహ్మశ్రీ తాడేపల్లి సాంబమూర్తి శాస్త్రిగారి ప్రార్థనతో సభా కార్యక్రమం మొదలైనది.

చుండూరి వేంకటరెడ్డిశ్రేష్ఠిగారు సభను ప్రారంభిస్తూ ఇది ఏర్పాటు చేసిన తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠి, దేశరాజు హనుమంతరావు, వినుపాముల సీతారామయ్యగార్లను కొనియాడారు. ఇలా కవి సన్మానం చేయటం పురసంఘాలు, పురప్రముఖులు చేయవలసిన విధి అన్నారు. కవి సార్వభౌముని ప్రతిభను గురించి సభవారికి చెప్పారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు దేశరాజు హనుమంతరావుగారు దేశభక్తుని, కవి సార్వభౌమునకు పుష్పహారాలాంకృతులనుచేశారు. పురపాలక సంఘంతరఫున తెల్లాకుల జాలయ్యగారు శ్రీపాద కృష్ణమూర్తిగారికి సన్మానపత్రం సమర్పించి ఆంధ్రవ్యాసా అని సంబోధిస్తూ వారు ఆంధ్ర వాఙ్మయానికి చేసిన సర్వాంగీణ సంస్కారమును స్తవంచేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఈ సన్మాన ప్రయత్నమును వివరించి తెలిపి సహాయపడినవారిని కొనియాడుతూ కవి సార్వభౌమునకు ఖద్దరు ధోవతులచాపును, రు 2500 లు కాన్కను బహూకరించారు.

కవిశేఖర పండిత పల్లె పూర్ణప్రజ్ఞాచార్యులు, తల్లావఝల శివశంకరశాస్త్రి, తాడేపల్లి సాంబమూర్తిశాస్త్రి, ప్రొఫెసరు అంజనుగారలు, కృష్ణమూర్తిగారి సాహిత్య ప్రతిభను గురించియు, కృష్ణ భారతమును గురించియు విపులంగా మాట్లాడారు.

అవధాన శిరోమణి కాశీ కృష్ణాచార్యులుగారు, కాంచనపల్లి కనకాంబగారు ఆంధ్రవ్యాసునిపై వ్రాసిన పద్యాలు చదివారు. శ్రీ. సాంబమూర్తి శాస్త్రిగారును, ఏ. పూర్ణప్రజ్ఞాచార్యులగారునుకూడ ప్రశంసాపద్యాలుచదివారు.

సభాధ్యక్షత వహించిన కొండా వెంకటప్పయ్యగారు దేశరాజు హనుమంతరావుగారికి ధన్యవాదాలు చెయుతూ ఇంతవరకూ గుంటూరులో ఎన్నో సన్మానాలు జరిగినా ఇది అన్నిటికన్నా గొప్ప దన్నారు. ఈ కవిశ్రేష్ఠుని సత్కరించి ప్రజలు తమ్ము తామే సన్మానించు కుంటున్నారన్నారు. కవులను పూజించని ప్రజలకు విజ్ఞాన సంపత్తి, పురోభివృద్ధి లేవనవచ్చు నన్నారు. ధనాఢ్యులు కవులు నాదరించ వలెనన్నారు

కవులుకూడా కాలాను గుణంగా వస్తూ ఉండే మార్పులను గ్రహించుకొని ప్రజలను నిద్రావస్థనుండి మేల్కొలిపి వీరత్వం కలిగించే కవనంవ్రాసి ప్రజలను ముందుకు తీసుకుపోవలెనని వెంకటప్పయ్యగారు హెచ్చరికచేశారు. భారత స్వరాజ్యసమరానికి కవులు ప్రతిపోసి పడిపించకుండుట శోచనీయమన్నారు. కవులు స్వరాజ్య పోరాటంలో పాల్గొని నాయకులు, మార్గదర్శకులు కావాలని దేశభక్తుడు విన్నవించారు. ఇకనైనా ఆంధ్రకవులు ఈ లోపం పోగొట్టాలన్నారు. కవిసార్వభౌముని ఆంధ్రులు సర్వదా స్మరించుదురని చెబుతూ దేశభక్తుడు వారి ఆయురారోగ్యములకై ఈశ్వరుని ప్రార్థించారు.

హర్షధ్వానములతో కృష్ణభారత మహాకవి లేని తెల్లాకుల జాలయ్యగారికి, దేశరాజు హనుమంతరావు గారికిని, కొండా వేంకటప్పయ్యగారికిని ధన్యవాదములు తెలుపుతూ "ఈదినం నా జీవితంలో సుదినం...ఇది సర్వదా స్మరణీయం" అని బదులు చెప్పారు. గుంటూరు చరిత్రప్రసిద్ధమైన నగరమనియు, లేకకు చిరపరిచితమనియు, ఈ సత్కారానికి కృతజ్ఞుడనని యు చెప్పారు.

ఆంధ్ర వాఙ్మయం అవలోడనంచేసి గొప్పపండితులు కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సంస్కృతానికి, తెలుగుకు తగిన ప్రోత్సాహమెందుకు కలిగించకో తెలియకున్నదన్నారు. ఈ భాషలకు ప్రాముఖ్యత లేకుండుట శోచనీయ మన్నారు.

ఆంధ్రభారతం పరమేశ్వర కృపవల్ల పూర్తిచేశాను. విమర్శించేజాగ్రత్త ఆంధ్రావనిదన్నారు కవి సార్వభౌములు.

అచ్చులోవచ్చిన భారతములో లోపాలున్నవి, సరైన ఆంధ్ర మహాభారతం ప్రచురించ యత్నిస్తున్నానన్నారు. చివరకు గుంటూరు ప్రజలను దీవిస్తూ ముగించారు.

వినపాముల సీతారామయ్యగారి వందన వాచకంతో రాత్రి 10కి సభ పూర్తయినది.

కర్నూలుమ్యూనిసిపల్ కౌన్సిలు

రద్దుచేయమని మహజరు

కర్నూలు, ఆగస్టు 15 : కర్నూలు పౌరులు, స్థానిక పురపాలక సంఘం అవకతవకలను వివరిస్తూ మద్రాసు లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టరుకు మహజరు పంపారు. ఆ మహజరులోని ముఖ్యాంశాలు : ప్రజలకు కౌన్సిలు అంటే విశ్వాసం పోయింది. యీ కౌన్సిలు ప్రజలక్షేమాన్ని మరచి, తమక్షేమాన్నే చూచుకొనే వ్యక్తుల కూటమి. పురపరిపాలనకు ఎలాంటి అధికారివచ్చినా, అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ధైర్యంతో ఏమీ చేయలేకపోతున్నాడు. నీతికుట్టాలపై 1938 లో వేసిన పన్నును, 1944 లో ఎక్కువ చేశారు. దీనివల్ల 15 వేలు లాభం వచ్చింది. ఐనా ప్రజలకు కావలసినంత నీరు సరఫరా కావడం లేదు. ఇంతకు పూర్వం ఉన్న ఇంజనీరు నీటి సరఫరాలో ఉన్నలోట్లను పరిశీలించి అన్ని ప్రాంతాలకూ నీరు సప్లయి అయ్యే ఏర్పాట్లకు పూనుకోగా, చైర్మనూ, అతని పార్టీ అడ్డంవచ్చారు. విద్యుచ్ఛక్తి 15 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నా యింకా స్వయం పోషకముగా లేదు. రోడ్లు దుమ్ముమయాలు కొట్టుకొని ఉంటూ ఉన్నవి. ఇప్పుడున్న 5 ఫర్లాంగుల సిమెంటురోడ్డుకు రు 28 వేలు ఖర్చు చేశారు. మొట్టమొదట స్కీములో 1 మైలు రోడ్డుకు 25 వేలు అంచనా వేశారు. ఇంకా అనేక విషయాలు తెలిపి ఇవన్నీ ప్రభుత్వం విచారించి, కౌన్సిలును రద్దుచేయాలని మహజరులో కోరారు. ఈ మహజరుపై సుమారు 400 ల మంది సంతకాలు చేశారు.

రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ

అనంతపురం జిల్లా రెడ్ల ప్రకటన

ఈనెల 25, 26 తేదీలలో లింగారెడ్డిగారి అధ్యక్షతన జరగబోయే రాయలసీమ గ్రామోద్యోగుల సమావేశమునుగురించి అనంతపురంజిల్లా గ్రామాల రెడ్లు 38 మంది ఇట్లు తెలుపుచున్నారు.

గ్రామ పునరుద్ధరణ కార్యక్రమంలో తరిఫీదు అవుతున్నందున సుమారు పెయ్యిమంది రెడ్లు యీ సమావేశమునకువచ్చే వీలుండదు. ఇది సంఖ్యాబలము రోజులు. సభావిషయములు చాలవరకు కరణాలకు సంబంధించినవి గనుక చాలమంది రెడ్లు రావీలులేని యీ సభను రాయలసీమ గ్రామోద్యోగుల పేరిట జరుపుటకన్న రాయలసీమ కరణాలసభగా జరుపుట యుక్తమని మా మనవి!

ఆంధ్రదేశానికి బట్టలమిల్లు పద్దు

నేత పరిశ్రమకు అది హాని

నీరాల, ఆగస్టు 18: "లక్షలాది జనులకు జీవనాధారమైన చేనేత పరిశ్రమను రక్షించ గలందులకు ఆంధ్రదేశంలో బట్టల మిల్లు స్థాపించరాదనిన్నీ, స్థాపిస్తే చేనేత పరిశ్రమ నశించగల"దనిన్నీ 16 సాయంత్రం భావనాబుషి ఆలయావరణంలో పేండెం వెంకట్రాయులుగారి అధ్యక్షతన జరిగిన బాపట్ల తాలూకా చేనేత మహాసభవారు ప్రభుత్వాన్ని కోరుకూ తీర్మానించారు. నేత పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వ సహాయం అపేక్షించారు.

నాగపురం నేత మహాసభా తీర్మానాలను గురించి ప్రగడ కోటయ్యగారు వివరంగా తెలిపారు. సీలింగునేట్లు నిర్ణయించే పద్ధతిని గురించి అక్కల కోటయ్య, ఆకురాతి లక్ష్మయ్య మున్నగువారు ఉపన్యసించారు. నేత జంగంకథ చెప్పినతర్వాత సభ ముగిసినది.

ఓంపోనా
కొత్తరక్తమును రాతువును పుట్టనట్టేయును యౌవ్వనము వస్తుంది
టానిక్
కెమిస్టులందరివద్దను దొరకును.

విజయసింధూరము
(రిజిష్టరు)
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు:-ఏలూరు.

కావలెను

ఈ రాష్ట్రములో కొన్ని నియమితమైన అగ్రికల్చరల్ రీసర్చి స్టేషనులందు ఫీల్డుమెన్‌గాను, డెమాన్‌స్ట్రేషన్ మేస్త్రీలుగాను, ట్రెయినింగు పొందుటకు రెండవ జట్టులో చేరగోరువారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ట్రెయినింగు కాలపరిమితి 4 నెలలు. మేస్త్రీల ట్రెయినింగు 15-11-1945 నుండిన్నీ, ఫీల్డుమెన్ ట్రెయినింగు 10-12-1945 నుండిన్నీ ప్రారంభమగును. సెలెక్టు అయిన అభ్యర్థులలో ఫీల్డుమెన్ ట్రెయినింగుకు నెల 1-కి రు 20/- ల చొప్పునయున్నూ, మేస్త్రీ ట్రెయినింగుకు నెల 1-కి రు 15/- ల వంతునయున్నూ స్టయిఫెండు ఒక్కొక్కరికి కివ్వబడును.

ఫీల్డుమెన్ ట్రెయినింగుకు అభ్యర్థులు 20 యేండ్లకు మించివుండగూడదు. వారు 4-వ ఫారము చదివి వుండవలెను. మేస్త్రీల ట్రెయినింగుకు అభ్యర్థులు 28 యేండ్లకు మించి వుండగూడదు. వారు స్థానికభాష చదువను వ్రాయను నేర్చి వుండవలెను.

దినువు తెలిపిన ప్రకారము నిర్ణీత ఫారములో దరఖాస్తులు, ఆయా అభ్యర్థులకు సంబంధించిన జిల్లాలోని డిస్ట్రిక్టు అగ్రికల్చరల్ ఆఫీసర్లకు పంపవలెను. అగ్రికల్చర్ డైరెక్టరుకు గాని, అగ్రికల్చర్ డిప్యూటి డైరెక్టరుకు గాని దరఖాస్తులు పంపగూడదు. దరఖాస్తులు తీసికొనుటకు ఆఖరు తేది 19-9-1945. సరియైనఫారములో లేనివిన్నీ 19-9-1945 తరువాత చేరువట్టిన్నీ దరఖాస్తులు తీసికొనబడవు.

ఫీల్డుమెన్ } ట్రెయినింగుకు దరఖాస్తు
డెమాన్‌స్ట్రేషన్ మేస్త్రీలు

(i) అభ్యర్థి పేరు .....
(ii) తండ్రి పేరు .....
(iii) నివాసము, జిల్లా, తాలూకా .....
(iv) పూర్తి అడ్రెసు .....
(v) వయస్సు, పుట్టిన తేది .....
(vi) మతము, కులము.....
వెనుకబడిన జాతులు నిమ్నజాతులకు చెందిన వారైనచో ఆ సంగతి తెలుపవలెను.
(vii) విద్యార్హతలు .....
లోగడ చదివిన తరగతి.
(viii) ఎస్. ఎస్. ఎల్. సి. అయినచో, అస్సనల్ సబ్జెక్టుగా "వ్యవసాయము" తీసికొన్న విషయము .....

అభ్యర్థి సంతకము.....

డిస్ట్రిక్టు అగ్రికల్చరల్ ఆఫీసరుగారికి,
.....జిల్లా.

కుబేరుడు కూడా
ప్రఖ్యాతి గాంచిన బి.ఎస్.ఎ. కన్న అందమైన సైకిలును కొనజాలడు
BSA
చక్కగా కూర్చును డిజైనుతో తయారు చేయబడినది. అందుచేత రోడ్లమీద బి.ఎస్.ఎ. సైకిలుమీద పోవువారిని చూడ సంతోషమగును. ఈ యుద్ధ దినాలలో బి.ఎస్.ఎ. సైకిళ్ళు దొరకుట దుర్లభము. ఇందుకు ముందుకన్న అందమగు బి.ఎస్.ఎ. సైకిళ్ళను యుద్ధానంతరము తయారుచేయు ప్రయత్నములో నున్నాము.
బి.ఎస్.ఎ. సైకిళ్ళు మరియు మోటారు సైకిళ్ళు
బి. ఎస్. ఎ. సైకిల్స్ లిమిటెడ్. ఇంగ్లాండు

ఇవిగో మంచి విత్తనాలు తిరిగి దొరకును!

యుద్ధప్రతిబంధకములలోనూ, మేము తోటలయజమానులకు శ్రేష్ఠమైన విత్తనాలు సప్లయిచేస్తున్నాము. అందువల్ల, యీ మంచివిత్తనాలపై మీరు ఆధారపడవచ్చును. శ్రేష్ఠమైన విత్తనములను సప్లయిచేయుటలో 60 యేండ్లకు పైగా నుండి మేము పేరు గాంచియున్నాము.

Pocha's Seeds Satisfy!

PESTONJEE P. POCHA & SONS
ESTD. 1884. 8, NAPIER ROAD, POONA.

గొప్పరకాలు! గ్రాతిపోరక!!

నవరను బంగారు - కాలలపిన్నీదు. పొట్టు చేయగోత్తయును.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టువేసినవి కావు. రోలుడ రోహుడు గట్టిమీద బంగారు రేకు తొడగబడి యుండి. గొడ్డి బలిమీద ఎక్కువ గారవము.

ఉంగరము 1-కి కూ. 10-0-0. వి. పి. బాడ్జి కూ. 0-10-0.

టి.సి. నాగలింగప్పకో 280, వాల్‌టాక్సురోడ్. పి. టి. మద్రాసు.

ఏజంట్లు:- శ్రీ కె. ఎస్. తిక్షుపట్టెగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

ఇండియన్ గ్లోబ్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(స్థాపితము 1929)

హెడ్డాఫీసు: బొంబాయి.

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదముల వగైరాల భీమా.

ప్రాతినిధ్యములేని తావులలో ప్రిన్సిపల్ యేజన్సీలకు దరఖాస్తులు కావలెను.

బ్రాంచి ఆఫీసు:

310/11, లింగిచెట్టి వీధి, మదరాసు.

బ్రాంచి సెక్రటరీ,

త్రికందాస్ శివ్ జి.

గాంధి జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయపరాజయ అదృష్ట యంత్రం. రు. 3. జాతకనకలు. వేక తాబు ప్రాయకాలం వృత్తి తెలుపవలెను.

హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

తామర, గజ్జి, యెగ్జిమా

అన్నిరకముల చర్మవ్యాధులను పోగొట్టుటకు మాదుదు

జెరమ్పు కుట్టీర్

నుద్దులకు మరకలకొరకు. కెమిస్టు లందరివద్దను స్టోరులలోను దొరకును.

పాటిస్టులు: Purandas Ranchhoddas & Sons General Bazar, Secunderabad (Dn)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

అమ్మకము

ఆయిల్ యెక్సుపెల్లరు "క్రవ్"

ప్లాంటర్సు టైపు మంచి పనితనము గలవి తక్కి పురులలో అమ్మబడును. ఎం.ఎ.ఎస్. అండ్ కంపెనీవారిచే తయారుచేయబడినది.

సోల్ ఏజంట్లు:

M/s. Bhagwandas Rajkumar & Co.,
Lakshmi Nivas, Famgali No. 4,
Brandreth Road, Lahore.

మోకాళ్లు కీళ్లవాతముతో బంధించిపోయినవి

ఆమె పదేండ్లు బాధపడెను

అపుడు కృష్ణన్ ఆమెను కాపాడింది

"నేను సంవత్సరాలు" ఆమె వ్రాస్తున్నది. "నేను కీళ్లవాతముతో అమితముగా బాధపడ్డాను. మందులకోసము యెంతో ధనము ఖర్చుచేశాను. కృష్ణన్ సాల్టు సరించి అనేకసార్లు విన్నాను. అది నాకు వాడి చూడ్డామని బుద్ధిపుట్టింది. ఈరోజు నా మోకాళ్లు నీటిలోతో బిగించిన మాదిరి బంధించిపోయినవి.

"తరువాత, ఒక కృష్ణన్ టీసా కొని, ప్రతిరోజు వుదయము ఒక టీ స్పూనంత తీసుకోవడం మొదలుపెట్టాను. ఆ టీసా అయిన తరువాత 'ఇనివరకు వాడిన మందులకంటె యిది యేమాత్రము మెరుగుకాదని' చెప్పాను. నా భర్త యిం కోటు వాడ మని బలవంతపెట్టాడు. అది అయిపోయేసరికి మోకాళ్లపట్లు సడిలింది. వంగి నుంటుటకు కేవలించాను. దీనికి నాకే యెంతో ఆశ్చర్యము వేసింది. తరువాత యి కోటు టీసా వాడాను. ఇపుడు మనిషివంతా మారి పోయి నాను. మొన్న నాలుగుమైళ్లు నడిచాను చూడు"—(శ్రీమతి) ఇ. ఏ.

ఈ విధముగా బాధపడేవారికి దీనికన్న వేరే రుజువు యేం కావాలి? ప్రతివాళ్లు కృష్ణన్ ఒక సారి వాడి చూడటం మంచిది. కీళ్లవాతముతో బాధపడేవాళ్లు ప్రతిరోజు వుదయము గ్లాసెడు వేడినీళ్లలో ఆరు చుక్కలు మొదలు ఒకచెంచాడకు కృష్ణన్ వేసికొని త్రాగితే చాలును.

కృష్ణన్ సాల్టు కెమిస్టు లందరివద్దను, స్టోరులలోను దొరకును.

ఆయుర్వేద ప్రపంచ ఖ్యాతి చెందిన కలపరక్షకు రాలు

సెంచురీ ఫుడ్ ఇండస్ట్రీస్ కంపెనీ, బెంగుళూరు సిటీ.

సోల్ ఏజంట్లు:

మెస్సర్స్ శ్రీనివాస్ జనరల్ ట్రేడింగ్ కో., 158, బ్రాడ్వే, మద్రాస్.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు)



ఒకసారి ఆరు గుండ్లను పేల్చుకు. దొంగలు, క్రూర మృగముల బారి నుండి తప్పించుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లతో ఖరీదు రు 8 లు. మందిరకము రు 12/- పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. ప్రతి ఆర్డరుతోను ఒక బొమ్మ చేతి గడియారం ఉచితం. తాబులు యింగ్లీషులో వ్రాయబడు.

CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203, Calcutta.

Allenburys Glycerine & Black Current PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P-2-37

రాధాకృష్ణ కంపెనీ

క్రియ

గంటలో వీర్యవృద్ధిగల్గించు ది వ్యాషధము

బిస్సల్సు ట్రేడర్సు బెజవాడ

ఉత్తర విశాఖ స్థితి: ముందున్న ప్రమాదము

ఉత్తర విశాఖలోని చీపురుపల్లి, సోంపేట, టెక్కలి, ఇచ్ఛాపురం తాలూకాలలో వర్షాలు లేక పరిసారు కొన్నివేల ఎకరాలలో ఎండిపోయినదని విశాఖ రిలీఫ్ కమిటీ పాలకోడేటి గురుమూర్తిగారి అధ్యక్షతన అనకాపల్లిలో 6 వ సమావేశమైనపుడు కమిటీ కార్యదర్శి కోడుగంటి గోవిందరావుగారు నివేదికలో తెలిపారు. అందలి ముఖ్యాంశములను యీ దిసవ ఉదహరించవలసినది.

ఈ పరిసారు ఎంత గట్టుపడపోయిన దానికి తోడు మెట్టపంటలు, గంజి, రోడి చెడిపోయినవి. చాలా రోట్ల విత్తనాలకైనా మిగలకుండా పోయింది. వ్యవసాయ పరికరాలు, విత్తనాలు ఎరువులు దొరకకనూ, దొరికినా కొనుక్కునే తాహతు తప్పినన్నీ, బాధగా ఉన్నది. ప్రజల డబ్బు తాహతు క్షీణించిన్నీ, పంటలు పోయిన్నీ రైతులకు వ్యవసాయమంటే అనిష్టంగా ఉంటున్నది. అమరకం వదిలేసి కూలికి వలసపోతున్నారు.

దీనికి తోడు మరొక బాధ పీడిస్తున్నది. పంటలు లేక రైతులు బాధపడుతూంటంగా జమీందార్లు రెమిషన్ యివ్వకపోవటం అలా ఉండగా పాతబకాయీ లన్నిటికీ డిక్రీలుపొంది జప్తులు చేస్తున్నారు. తలతెంపర ముతా రైతులకు ఏమీ మిగలకపోగా వారి కొబ్బరితోటలమీద డిక్రీ అమల్లు జరుగుతున్నవి. ఇందువలన ఆర్థిక స్వాస్థ్యము తలక్రిందులు అయిపోతున్నది. సంవత్సరం మొదట్లో వచ్చిన కాందిశీకులు మళ్ళీ కలకత్తా విశాఖపట్నం పోతున్నారంటే పరిస్థితుల తీవ్రత ఊహించుకోవచ్చును.

దీనికంతకూ పైపెచ్చు సర్కారువారి ధాన్యసేకరణ విధానంవలన పరిస్థితులు మరీ అధ్వాన్నమౌతున్నవి. పండిన కొద్ద పంటను ప్రజలు తినివేసిన మీదట ధాన్యసేకరణ అధికారుల గ్రామాలకు పోయి పాత అంచనా ప్రకారం ధాన్యం ఇవ్వాలని నిర్బంధిస్తూ, విత్తనాలకైనా విడువకుండా, వసూలు చేసుకుపోతున్నారు. రైతులు రోస్టుపడుకున్నారు.

ఏడాదినుంచీ ఆందోళన చేస్తున్నామైనను, మేజరు ప్రాజక్టులు ఏమీ ఏర్పడలేదు. ప్రభుత్వాన్ని, జమీందార్లను నత్తికి చేసే ప్రజలు శాశ్వతంగా కరువుపరిస్థితులు అరికట్ట బూనకోవాలి. ఇటువంటి పరిస్థితులలో 13 అన్నసత్రాలలోకి, పనిలేని సర్కారువారు ఎత్తివేయటం అన్యాయమే కాని శరీరదార్ఢ్యం ఏ మాత్రము లేని ముసలివారికీ, పిల్లలకూ చార్జి కిచెన్సులో పౌష్టికం కలగజేయటం ముదావహము.

మలేరియా అంత ఎక్కువగా లేనప్పటికీ వర్షాలు పడగానే తిరిగి విజృంభిస్తున్నది. సర్కారువారి నివారణోపాయాలు ఏమాత్రమూ సక్రమంగా జరగటం లేదు.

ఈ పరిస్థితులలో ప్రజల కొనుగోలు శక్తి హెచ్చించక పోతేనూ, మలేరియా నివారణ తగినట్లు కాకపోతేను గత సంవత్సరపు ఘోరపరిస్థితులు తిరిగి ఏర్పడవచ్చును.

కర్తవ్యము

కనుక అటా జరగకుండా చేయవలెనంటే ఈదిగువ పేర్కొన్న పనులు విధిగా నెరవేర్చవలెను.

1. రాట్నము, చీమ మొదలైన గృహపరిశ్రమలు పెట్టి నిరుద్యోగ సమస్య పోగొట్టాలి.
2. ధాన్య సేకరణ విధానములోని లోపాలు పోగొట్టాలి.
3. వ్యవసాయ పరికరాలు, ఎరువులు విత్తనాలు విరివిగా సప్లయి చేయాలి. పేదరైతులకు అప్పులివ్వాలి.
4. ఉత్తర విశాఖకోస్తా ప్రాంతంలో జమీందార్లు కనీసం మూడేండ్ల వరకైనా పాతబకాయిలు, శిస్తులు వసూలు వాయిదా వేయాలి.
5. శీతకాలం రాకముందే చురుకుగా మలేరియా నివారణకు పూనుకోవాలి. ఇది జయారు.
6. కోస్తా గ్రామాలలో వస్త్రాలు ఉచితముగా యివ్వాలి.
7. చేపల వలలకు అవసరమయే నూలు సప్లయిచేస్తూ బాస్తుగా కొనుక్కోలేని వారికి ఊరికే ఇవ్వాలి.

మామిడిపల్లి రుణకుబ్జా కేంద్రములలో రిలీఫు కమిటీ వాలంటీర్లు 8 మంది సుమారు 25 గ్రామాలలో రోజువారీగా మందిస్తున్నారు. ప్రభుత్వం సప్లయిచేసిన పాలపొడికూడా ఇస్తున్నారు.

నాపడాలో రిలీఫ్‌కమిటీ నడుపుతున్న ఉచితభోజనశాలలోని అన్నార్తులు కూరగాయలు పండిస్తున్నారు. పిల్లలకు పాఠాలు చెప్పడమగు తున్నది.

తీర్థానాలు

సమావేశంలో ఈతీర్మానాలు చేశారు.

నాపడాలోని ఉచిత భోజనశాలను అక్టోబరు ఆఖరువరకు ఉంచుటకును, రాట్నపరిశ్రమ పెట్టుటకును తీర్మానిస్తూరు 850 లు మంజూరు చేశారు.

అక్టోబరు ఆఖరువరకును 5 గురు వలంటీర్లచే పనిచేయించుటకు రు. 375 లు మంజూరు చేశారు.

సోంపేట తాలూకాలో ఫీచుపరిశ్రమను కోఆపరేటివ్ పద్ధతిపై నడుపుటకు అధ్యక్షు కార్యదర్శులకు అధికార మివ్వడమైనది.

అనంతపురం కరువు నివారణ కమిటీవారు వెయ్యి రూపాయల విలువచేసే చీరలను జూలై 21 న పంపి ఉత్తర విశాఖలో ఇంయమించు వివస్త్రులుగా అవస్థపడుతున్న స్త్రీలకు ఉపకారం చేసినందుకు కమిటీవారు కృతజ్ఞత తెలిపారు.

బెజవాడ ఆంధ్ర సభ తీర్మానాలు

శ్రీ చల్లపల్లి సూర్యనారాయణరావు బి. ఏ. బి. ఎల్. గారి ఆఫీసులో ఈ 12 వ బెజవాడ ఆంధ్రసభ కార్యవర్గం సమావేశమైంది. ఒరిస్సా రాష్ట్రమండలి ఆంధ్రుల విషయమై నామినైలో కమిటీవారి సిఫారసులు అమానుషంగా ఉన్నవి, పై సిఫార్సులను తోసివేయాల్సిందిగా ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరారు. అక్రమంగా ఒరిస్సాప్రాంతమందు చేర్చబడిన ఆంధ్రప్రాంతాలను విడదీయాలనీ, ప్రతి రాష్ట్రమందూ ఉండే వివిధభాషాసమస్యలను పెనుక కాంగ్రెసు వర్కింగుకమిటీ వారి డామినైల్ సూత్రాని కనుగుణంగా స్థిరపరచటానికి దేశీయులు ప్రయత్నించాలని అభిప్రాయపడ్డారు. దుడుమాప్రాజెక్టునుగూర్చి ఉత్కళులు చేస్తూన్నదుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ పైప్రాజెక్టు పని ప్రారంభించటానికి మద్రాసు ప్రభుత్వాన్ని కోరారు. విశాఖపట్నంహార్బరును ఒరిస్సా రాష్ట్రమందు చేర్చాలనే ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తీర్మానించారు. తెలంగాణానికి చెంది ఆంధ్రసంప్రదాయం కలిగిన బస్తరు సంస్థానాన్ని కాంగ్రెసు వర్కింగు కమిటీ (16-8-21 న పాట్నాలో) వారు ఉత్కళరాష్ట్రానికి చేర్చాలని వ్రాసిన తీర్మానం న్యాయ విరుద్ధం కాన, పునరాలోచనచేసి, పై తీర్మానాన్ని రద్దుపరచవలసిందిగా కాంగ్రెసు వర్కింగు కమిటీని కోరారు. బర్మాలో నివసిస్తున్న ఆంధ్రులనుగూర్చి అక్కడనుంచి వచ్చేసిన కార్మికులనుగూర్చి భారతబర్మా ప్రభుత్వాలవారు చేసే ఏర్పాట్లు ఆంధ్ర ప్రముఖులతోకూడా సంప్రదించి చేయనోరారు. మచిలీపట్నాన్ని మైజాముకు ఇచ్చే వదంతులనుగూర్చి భారత మద్రాసు ప్రభుత్వాలవారు రూఢియైన సమాచారాన్ని ప్రచురించాలని కోరారు. ఆంధ్రుల చిరవాంఛితం స్వరాష్ట్రస్థాపననుగూర్చి ఆంధ్రదేశమందలి వివిధరాజకీయ పక్షాలు కృషిచేయాలని కోరారు. సంఘకార్యక్రమానికి సంబంధించిన మరికొన్ని తీర్మానాలు చేశారు.

ఎన్నికలు త్వరగ జరగాలి

రాజగోపాలాచారిగారి ఉపన్యాసం

మదరాసు, ఆగస్టు 23:

దక్షిణ ఇండియా రైల్వే కార్మికులసంఘ గోళులేపాలులో మేయరు రాధాకృష్ణ పిళ్లెగారి అధ్యక్షతన 23 వ తేదీన జరిగెను. 2,00,000 మంది కార్మికులను తాత్కాలికోద్యోగు లను కారణమును తీసేస్తున్నారు. గనుక నిరసనము చెప్పుటకు ఈసభ జరిగింది. వారిని తీసేయకూడదనియు, ప్రభుత్వంవారు క్రొత్తస్కీము సవరించి, బసుధ్వీసులన్నీ వారే నిర్వహించుచు, ప్రయివేటు వ్యక్తులకు లైసెన్సులు యీయకుండు యివ్వకూడదనియు అధ్యక్షులు సూచించిరి.

పనివారిని తీసేయడం మానేసి, రోడు, రైలు అభివృద్ధికార్యాలు జరుపవలెనని కోరుదు, బక్ తీర్మానం, వెంటనే తాత్కాలిక ప్రజాప్రభుత్వాలు స్థాపించాలని యింకో తీర్మానం పి. రామమూర్తిగారు ప్రతిపాదించిరి. రైల్వేలయినవలు రెండేసి వేయించి, పని యొక్కువచేసే పనివారినంతా ఉంచాలని పి. ఆర్. కె. శర్మగారు సూచించిరి.

సి. రాజగోపాలాచారిగారు సభలో ఉపన్యసించిరి. జేటీయుద్ధంలో సిపాయిలేగాక, సాధారణ కార్మికులు వ్యవసాయదారులుకూడ తోడ్పడిరి. కనుక వారిని గూడ రక్షించేబాధ్యత ప్రభుత్వంవారిపై గలదు. యుద్ధానికి పూర్వమున్న దారిద్ర్యం, యుద్ధానంతరం తిరిగి హీనదశకు వచ్చుంది. ఇకముందు పరిపాలకులకు చాల కష్టాలుండును. దారిద్ర్యం తొలగించి, అందరికి పనులు కల్పించాలంటే విప్లవం జరగాలి. అయినా ఆశాభ్యత వహించక తప్పదు. కనుక ప్రజాహిత ప్రభుత్వాలు స్థాపించాలి.

"ఎన్నికలు జరుపుతామని ప్రభుత్వంవారు ప్రకటించిరి. కాని 1946 మార్చి వరకు జరుపమని ఆలస్యం చేస్తున్నారు. ఎన్నికలు అంత ఆలస్యంగా అవతాయి కనుక, యీలోగా తాత్కాలిక ప్రభుత్వాలు స్థాపించాలని కొందరు అంటారు. కాని అది సాధ్యంకాదు. ఇపుడున్న నియోజకవర్గాలతోనే వీలయినంత త్వరలో ఎన్నికలు జరుపాలి. ఆలస్యంచేయడం మంచిదికాదు. ఎంత ఆలస్యంచేసిన క్రొత్త జాబితాలు లోపాలులేకుండ ఉండవు" అని రాజగోపాలాచారిగారు నన్నారు. తీర్మానాలు అంగీకరించబడినవి.

నక్కాచిన వెంకయ్యగారికి దెబ్బలు

కొవ్వలిలో 6 గురు అరెస్టు

ఏలూరు, ఆగస్టు 21: నక్కాచిన వెంకయ్యగారు (ఆంధ్రరాష్ట్ర షెడ్యూల్డు కాస్ట్స్ ఫెడరేషను కార్యదర్శి) ఇక్కడి సర్కారీ ఆస్పత్రిలో చేర్చుకోబడినారు. 18 సాయంత్రం వీరు కొవ్వలిగ్రామంనుంచి వస్తూ ఉండగా తీవ్రమైన దెబ్బలుతిన్నారు. ఆస్పత్రిలో యక్స్-రే పరీక్షచేశారు. ఈ సందర్భంలో వేమూరి అప్పారావు, నందిగం తాతయ్య, వట్లపట్ల పాండురంగరావు నుంచి శేషగిరిరావు, పలమాటి లోకనాథరావు, పలమాటి నారాయణ అనే ఆరుగురిని నిన్నసాయంత్రం పోలీసువారు అరెస్టు చేశారు.

అనకాపల్లి ప్రసూతిమందిరం

అనకాపల్లి, ఆగస్టు 19: సర్వకసంఘంవారు స్థాపించిన కొవ్వల ఆస్పత్రికి చెందు వగైరా ఎస్టేట్ల జమీందారిణి శ్రీ శ్రీ శ్రీ వైరిచెర్ల చంద్రమణి పట్టమహాదేవి రాణీ సాహెబావారు నిన్నసాయంత్రం ప్రవేశోత్సవము చేశారు. ప్రత్యేకం స్త్రీలకై ఏర్పాటైన యీసభకు ఊరిలోని స్త్రీ సంఘము సుమారు రెండువేలమంది వచ్చారు. శ్రీ దేవుమూర్తి జానకీ బాయమ్మగారు సభాధ్యక్షతన వహించారు. వైద్యాధికారి శ్రీమతి సి. ధనంగారు కార్యదర్శి నివేదిక చదివారు. ఇంతవరకు ఆస్పత్రికి గారు రు 30 వేలు వెచ్చించారు. అల్పవిందుతో సభ ముగిసినది.

మదరాసు రేడియో

ఆగస్టు 26 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యస్. వి. సుందరరాజన్, ఉ॥9-0 దయాళన్ (తమిళనాటకం) మ॥ 1-0; రా॥ 8-0 టి. వి. వసంత. మ॥ 2-30 ఏ. జి. ఆర్. వాద్యగోష్ఠి. మ॥ 3-0 దుక్కిబో రాజగోపాలన్. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-45 టి. వి. సుబ్రహ్మణ్యం (పిదేలు) సా॥ 7-25 శ్రోతల పరిచయం. రా॥ 10-9 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 కాలైకల్ యస్. సుందర కామాక్షి. సా॥ 6-0 యల్. సుశీలాదేవి(వీణ) రా॥ 8-0 యస్. జి. సీతారామయ్యర్. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 24:

వేడుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు), క్రొత్తరకం పెషినవప్పు డిలా ఆఫీసువెం 74-8-0 75-0-0 వేడుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి తెల్లరకం ప్రాకులేదు ఎక్సుపెల్లర్ (సీల్‌టాక్సుతో వగా) రు. 152-0-0 పెంకాయనూనె 38 పౌనుగల రబ్బా 1-కి 21-8-9 కొబ్బరి కాయలు (ఏలేశురకం) 1100-కి 130-0-0 150-0-0: తెంబోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 205-0-0 శక్కెర: కాన్పు రు 52-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (డిల్లరదర) 45-8-0 పెట్టా బంగారు తులం 67 0-0. పీమవెండి తులము 100-కి (రెకి) 120-0-0 తులం వెండి 1-కి 1-4-0

నూలుధరలు

మధురమీట్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొరాలి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం కొప్పెన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఆగస్టు 23:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25⅝	25⅝
వాయిదా	25⅝	25⅝

బంగారు

మన్నికమైన బంగారుకడ్డీలు బొన్సు 1-కి

హాజరు	పౌ. 8-12-3	పౌ 8-12-3

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, ఆగస్టు 23:

వేరుసెనగలు కొరొమాండల్ వస్సు – ఇండియా తూర్పుకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 35-10-0	పౌ. 35-0-0
డిలో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకం	పౌ. 35-10-0	పౌ 35-0-0/

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 23:

న్యూయార్కు దూది: అక్టోబరు 22.56/22.56 డిసెంబరు 22.58 / 22.58 జనవరి 22.52 / 22.52 మార్చి 22.48 / 22.49 మే 22.46/ 22.46 జూలై 22.07/22.09 అక్టోబరు 20.85/ 20.87 డిసెంబరు 20 84 / 20.86.

జనవరి	— —
మిడ్లింగ్ హాజరు	22.97
అక్టోబరు (గరిష్టధర)	22.59
(కనిష్టధర)	22 56



ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

సామానులకు గుర్తులు వేయుట

సరుకులు, పార్శెల్సు సరియైన అడ్రెసుకు రవాణా కాకుండ తప్పురవాణా కావడమువల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నవి. సరిగా రవాణా కాకపోవడము చాలవరకు సామగ్రులు పంపువారు, రవాణా చేయుటకుముందు, సామానులపైన సరిగా అడ్రెసువ్రాయకపోవడము, పాతసుర్తులు, అడ్రెసులు పూర్తిగా చెరిపివేయకపోవడము కారణములై ఉన్నవి.

2. ప్రజలకు ఈ యిబ్బంది తొలగించవలె నని రైల్వేవారలు శ్రద్ధ వహించియున్నారు. ఈ యుద్దేశముతో యిందుమూలమున తెలియపరచునదేమనగా: 1945-వ సం॥ సెప్టెంబరు 1-వ తేది లగాయతు

(i) సామానులమీద యింగ్లీషులో స్పష్టముగాను పూర్తిగాను సామానులు చేరవలసినవారిపేరు, ఇనీషియల్ లేదా స్వంత మార్కులు, చేరవలసినస్టేషను వ్రాయనిచో రవాణాకు ఏసామానును తీసికొనబడదు.

(ii) తోళ్లసంచులు లేక కట్టలు, పండ్లు లేక కూరగాయల బుట్టలు, నూనె మఱియు నెయ్యి పాత్రలు, సరిగా గుర్తులువేయుటకు వీలులేని యినుప కడ్డీల కట్టలు తదితర సామానులకు, తోలుతోగాని లోహముతోగాని, కొయ్యతోగాని ఒక బిళ్ల ప్రతి కట్టకు లేదా సామానుకు, సరుకు సంపించే స్టేషనువద్ద, సామగ్రులు పంపువారు కట్టి పైన చెప్పిన గుర్తులు వ్రాయవలెను.

3. పూర్తి వాగన్ బరువుకు సరిపోని సామానుల కన్నిటికిని, మఱియు ఒక గేజినుంచి మఱియొక గేజుకు సామానులు మార్చవలసినపుడు పూర్తివాగను బరువుకు సరిపోయినను అట్టిసామాను లన్నిటికిని పైసూచనలు వర్తించును.

అట్లు ఒక గేజినుండి మఱియొక గేజుకు సామానులు మార్చనవసరము లేని యెడల పూర్తివాగను బరువుకు సరిపోయిన సామానులలో కనీపుపక్షము నూటికి పదిసామానులకైనను పై చెప్పిన గుర్తులు వేయవలయును.

4. ఈ నిబంధనలు క్రొత్తవికావని ప్రజలకు జ్ఞాపక మెరుగుటకుయిచ్చుట. గత కొన్నిసంవత్సరములుగా యీ పరిసులను కఠినముగా అమలుపరచుటకు నిర్బంధించలేదు. కాని ప్రస్తుత పరిస్థితులవలన యీ నిబంధనలు ముఖ్యముగా ప్రజలు అనుసరించునట్లు చేయుట అత్యావశ్యకమైయున్నది. కావున ప్రజలు పూర్తిగా తోడ్పడెద రని ఆశింపబడుచున్నది.

అన్నిటికంటె శ్రేష్ఠమైనది కావలెనా

అన్నిరకములలో శ్రేష్ఠమైన క్వినీన్ మీరు కోరిన స్వదేశ్లు 'టబ్‌లాయిడ్' క్వినీన్ కొరకు అడిగినారు గదా. ఇష్టమైతే కొంత కాలము పరకు అది దొరకక పోవచ్చును గాని అది తిరిగి వాడికేటస్థుడు 'టబ్‌లాయిడ్' బ్రాండ్ క్వినీన్ ఎప్పటి లాగున అన్ని విధములలో శ్రేష్ఠమైనదై యుండును.

'టబ్‌లాయిడ్' క్వినీన్

బ్రాండ్

బరోజ్ వెల్‌కం అండ్ కంపనీ. లండన్ (ఇంగ్లాండ్) అండ్ బొంబాయి

BURROUGHS WELLCOME & CO., LONDON (ENGLAND) & BOMBAY
(The Wellcome Foundation Ltd.)